18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 01 మార్చి 2025 | పేజీలు 19

## నార్పల మండలంలో యదేచ్ఛగా
# అక్రమ ఇసుక రవాణా..!

### అక్రమ ఇసుక రవాణాపై చోద్యం చూస్తున్న అధికారులు..?

**ఆ రెండు మండలాల అక్రమ ఇసుక వ్యాపారస్థులు ఓకటయ్యారా...!**



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలంలో యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా పట్టపగలే నార్పల పట్టణంలో యదేచ్ఛగా అక్రమ ఇసుకను ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా రవాణా ఆగకుండా కొన సాగుతోంది. కొంతమంది అక్రమ ఇసుక రవాణాను తమ ఆదాయ వనరుగా మార్చుకున్నట్లు తెలుస్తోంది. నార్పల మండలంలో

03

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి సొంత జిల్లా అనంతపురంలో క్రీడలు అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా క్రీడా స్టేడియం ను అనంతపురంలో నిర్మించారు.**

## అనంత క్రికెట్ అసోసియేషన్‌పై
# పోలీస్ బాస్ కన్నెర్ర!



- సంజీవరెడ్డి స్టేడియంలో 50 ఏళ్ల నాటి కార్యాలయం ధ్వంసం
- ఫర్నిచర్, క్రీడా పరికరాలు బయటకు విసిరేసిన వైనం
- ఆ పోలీస్ బాస్ తీరుపై ఆగ్రహం లో క్రికెట్ క్రీడా సంఘాలు
- స్టేడియంలో వాకర్ల తోనూ డబ్బులు వసూళ్లు
- డీజీపీ, హోం మంత్రి అనంత రాకతోనైనా క్రీడాకారులకు న్యాయం జరిగేనా?



వెనుకబడ్డ అనంతపురం జిల్లాలోని క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలోతయారు చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటైనదే సంజీవరెడ్డి స్టేడియం. ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉండాలని నగరం నడిబొడ్డున స్టేడియం నిర్మించారు. అటువంటి సంజీవరెడ్డి స్టేడియంను పోలీసులు ఆధీనంలోకి తీసుకొని క్రీడలకు పనికి రాకుండా చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నట్లు స్పష్టంగా కనపడుతోంది. ఇటీవల అనంతపురం జిల్లా సంజీవరెడ్డి స్టేడియంలో ప్రజలకు సేవ చేయవలసిన ఓ పోలీసు అధికారి క్రీడా సంఘాలు, క్రీడాకారులపై కన్నెర చేసినట్లు కనిపిస్తోంది.

అనంతపురం, మేజర్ న్యూస్

02

## మరో రెండు రోజుల్లో
# ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్..



### కొల్లకుంట అంజనప్పకు ఎమ్మెల్సీగా అవకాశం?

**ఇప్పటికే అధిష్టానం వద్దకు చేరుకున్న ఆశావహులు**

**బాలయ్య ఇలాకాలోకి మరో వరం**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సంకల్పంతో అన్న నందమూరి తారక రామారావు 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా భావించి హిందూపురంలో పోటీ చేసి గెలుపొంది రాష్ట్రాన్ని పాలించారు.

హిందూపురం మేజర్ న్యూస్: అప్పటి నుంచి నేటి వరకు హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ముందుకు వెళుతోంది. తదనంతరం ముచ్చటగా మూడోసారి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనను నమ్ముకున్న కార్యకర్తలకు అండగా నిలవాలని సంకల్పంతో

03

## తొత్తుగా అనంత విద్యుత్ శాఖ




- హ్యూమన్ రైట్స్ సభ్యులు ఫిర్యాదు చేసినా చర్యలు నీల్
- ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ ఉద్యోగ సిబ్బందిని వేధించిన పట్టించుకోరా..?
- విద్యుత్ శాఖ తిరుపతి కార్పొరేట్ కార్యాలయమైన స్పందిస్తుందా..?
- అనధికార ఉత్తర్వుల పట్ల లీగల్ ఒపీనియన్ ఏం చెబుతోంది..?

# విద్యుత్ శాఖలో శివగామి



- 12 గంటలు పని చేయాల్సిందేనని ఉత్తర్వులు
- లేబర్ చట్టానికి తూట్లు పొడిచినా వెనకేసుకొస్తున్న వైనం..

## అహం అరుణిమ..

04

### అనధికార ఉత్తర్వుల పట్ల లీగల్ ఒపీనియన్ ఏం చెబుతోంది..?

ప్రభుత్వ ఉద్యోగులకు సహజంగా ఎనిమిది గంటలు పని సమయం ఉంటుంది. పని అధికంగా ఉంటే మరో గంట అదనంగా పనిచేస్తుంటారు. అయితే ఎక్కడ కచ్చితంగా 12 గంటలు పని చేయాలని ఏ శాఖలో కూడా ఇంత వరకు ఉత్తర్వులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఎలాంటి ప్రత్యేక సందర్భం లేకపోయినా కేవలం అహంకారభావంతోనే ఆ అధికారిని తమ పట్ల వేధింపులకు పాల్పడుతూ 12 గంటలు పని చేయాలని.. వారు పనిచేస్తున్నారో.. లేదో తప్పకుండా తనిఖీలు చేయాలని అధికారులను పురమాయిస్తూ.. ఇచ్చిన 12 గంటల ఉత్తర్వుల పట్ల లీగల్ ఒపీనియన్ ఏం చెబుతోంది..? లేబర్ చట్టానికి తూట్లు పొడిస్తే చట్టం ఏం చేస్తుంది.. వంటి అంశాలను మరో కథనంలో పాఠకుల ముందుకు నేటి దినపత్రిక సూర్య తీసుకొస్తుంది.

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

అహం అరుణిమ... అనంతపురం విద్యుత్ శాఖ సహాయ గణాంకాల అధికారినిగా పనిచేస్తున్న ఈమె వ్యవహారం ఆది నుంచి వివాదాస్పదమే. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగులు అంటే ఈమెకు ఆది నుంచి చులకన భావమే. కుల అహంకారం తో పెత్తనం చెల్లాయించాలన్న ఉద్దేశంతో కిందిస్థాయి సిబ్బంది అధికారుల పట్ల ఈమె వ్యవహరిస్తున్న తీరు వల్ల తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. తాను చెప్పిందే శాసనంగా ఆ మాటకొస్తే తానొక శివ గామిగా సాగుతోంది అరుణిమ వ్యవహారం.




## మొబైల్ ఫోన్ల రికవరీలో
# 11 వేల మైలురాయి దాటిన అనంత పోలీసులు...

- 1183 ఫోన్లతో కలిపి ఇప్పటి వరకు జిల్లా పోలీసుశాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 11,378.. వీటన్నింటి విలువ సుమారు రూ 21.08 కోట్లు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్ మార్క్... సెల్ ఫోన్ల రికవరీలో దేశంలోనే అనంత పోలీసుల అగ్రస్థానం
- పోలీస్ పరేడ్ మైదానంలో రికవరీ మొబైల్ ఫోన్ల మేళాలో రూ.2.95 కోట్ల విలువ చేసే 1183 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీ

08

## పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించిన ఇంచార్జి తహశీల్దార్ ముని వేలు, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్క వ్యక్తి బాధ్యతగా పౌర హక్కులపై అవగాహన ఉండాలని ఇంచార్జ్ తాసిల్దారు మునివేలు , ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ని అంబేద్కర్‌కాలనీలో ఇతర అధికారులతో కలిసి పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, పౌర హక్కుల గురించి, పోక్సో చట్టం బాల్య వివాహాల చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపి చదివించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ వాసులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోనంపల్లి ప్రాథమిక పాఠశాలలో సైన్స్ దినోత్సవం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలో కోనంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి హరికృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దుద్దేకుంట, ఆర్ గొల్లల దొడ్డి, జీడిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది సందర్శించి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టును తిలకించి, విద్యార్థులకు తగిన సలహాలు, ప్రోత్సహకాలు మరి మెరుగైన సూచనలు అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యా యులు సూర్య నారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ వన్నూరు స్వామి, వైస్ చైర్మన్ బాలకృష్ణ, ఉపాధ్యాయురాలు సుధా, మాధవి, లతా, రాణి, ఉమాదేవి, ఉపాధ్యాయులు రమేష్‌బాబు,శ్రీరాములు,మల్లికార్జునబాబువిద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాలకు మందులు పంపిణీ

### నేటి నుండి గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం ప్రారంభం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రం పశువైద్యశాల నుండి మండలంలోని వివిధ రైతు సేవ కేంద్రాలకు సెలైన్లు, నట్టల నివారణ మందులు టాబ్లెట్లు, ఆంటీబయాటిక్ మందులు, పౌడర్లు, ఆయింట్మెంట్లు, వ్యాక్సిన్లు మొదలగునవి సరఫరా చేసామని పశు వైద్యాధికారి రమేష్ తెలియజేశారు. అదే విధంగా శనివారం నుండి మండల వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభమవుతుందని మార్చి 30 వరకు కార్యక్రమం ఉంటుందని కనుక పశువులు కలిగిన ప్రతి రైతు నాలుగు నెలలు పైబడిన దూడ ల నుండి, ఆవులు, గేదెలు, ఎద్దులు అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. నిండుచూడి దశలో ఉన్న పశువులకు ఈ టీకాలు వేయరాదు. కనుక సిబ్బంది మొత్తం శనివారంనుండి నెల రోజులు మీ రైతు సేవ కేంద్రాల్లోని ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి టీకాలు వేయాలని తద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చునని సిబ్బందికి సూచించారు. ప్రతి గ్రామంలో ముందుగానే దండోరా వేయించి రైతులకు సమాచారం తెలియజేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలియజేశారు. శనివారం నరసాపురం మరియు శిర్పి గ్రామాల్లో ఈ కార్యక్రమం మొదలవుతుందని పశు వైద్యాధికారి తెలియజేశారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మూడవ రోడ్డు సాయి విజ్ఞాన పాఠశాలలో శుక్రవారం సివి రామన్ జన్మదిన పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్లు శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, ప్రిన్సిపల్ లావణ్య రామ్ హాజరయ్యారు. విజ్ఞానాన్ని జోడిస్తూ రూపొందించిన నమూనాల గురించి వివరిస్తూ విద్యార్థులు చక్కగా ఆకట్టుకున్నారు. హిందీ లిటరేచర్ సోమశేఖర్, కెమిస్ట్రీ రామకృష్ణులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు.

## ప్రజలు ప్రశ్నిస్తారనే భయంతో బడ్జెట్లో కంటి తుడుపుగా నిధుల కేటాయింపు

### వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి విమర్శ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025-2026 వార్షిక బడ్జెట్ అంతా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలు ఎక్కడ ప్రశ్నిస్తారేమోనన్న భయంతో కంటి తుడుపుగా నిధులు కేటాయింపులు చేశారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మరోసారి చంద్రబాబు తన మోసపూరిత నైజాన్ని చాటుకుంటూ సూపర్‌సిక్స్ హామీలకు 'చిల్లు' పెట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెబుతూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. ఈ రెండు పథకాల్లోనూ భారీగా లబ్దిదారులను కోత పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆడబిడ్డ నిధి కింద 19 ఏళ్ల నుంచి 50 ఏళ్లలోపు మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారేమోనన్న భయంతో కంటితుడుపుగా బడ్జెట్‌లో కేటాయింపులు చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల ప్రసంగం చంద్రబాబు, లోకేష్‌ను పొగడడానికే సరిపోయిందన్నారు. అధికారం కోసం ఎన్నికల ముందు ఓట్లు వేయించుకున్న చంద్రబాబు.. ఏరుదాటాక తెప్ప తగలేసిన చందాన వ్యవహరిస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే యోగం ఈ ఏడాది కూడా లేనట్టేనని ఎద్దేవా చేశారు. రైతులు, మహిళలు, యువత, ఉద్యోగస్తులకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని, ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు.

### అనంత క్రికెట్ అసోసియేషన్ పై

# పోలీస్ బాస్ కన్నెర్ర !

▸ మొదటి పేజీ తరువాయి



గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం నగరంలోని సంజీవరెడ్డి స్టేడియంలో ఓ పోలీసు అధికారి దౌర్జన్యాలు మితిమీరిపోతున్నాయని పలువురు క్రికెట్ క్రీడాకారులు, అసోసియేషన్ నాయకులు ఆరోపిస్తున్నారు. స్టేడియంలో 50 ఏళ్ల కిందటి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయాన్ని సైతం ఆ పోలీస్ బాస్ ధ్వంసం చేసి అందులోని ఫర్నిచర్‌ను బయటపడేయడంతో క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. 50 సంవత్సరాలకు పైగా అసోసియేషన్, సీనియర్ క్రికెటర్లు సొంత డబ్బులతో స్టేడియంలో భవనం నిర్మించిన జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం, బలవంతంగా ఖాళీ చేయించడంపై బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సంఘటనపై ఆ పోలీస్ అధికారి వ్యవహారంపై జిల్లా వ్యాప్తంగా క్రికెటర్లు క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితి ఆ స్టేడి యంలో ఏ క్రికెట్ మ్యాచ్ జరగాలన్న, ఏ క్రీడలు నిర్వహించాలన్న పోలీసులు డబ్బులు వసూలు చేస్తుండడంతో అనంతపురం నగరంలో క్రీడాభివృద్ధి కుంటుపడుతోందన్న ఆరోపణలు ఉన్నాయి.

### వాకర్లతో డబ్బులు వసూలు..!!

సంజీవరెడ్డి స్టేడియంలో చివరకు వాకింగ్ చేయాలన్న వాకర్లతో అక్కడి ఆ పోలీస్ బాస్ డబ్బులు వసూలు చేస్తుండటంతో పలువురు అనంత క్రీడా అభిమానులు ఆందోళన చెందుతున్నారు. స్టేడియం సామాన్యుల కు అందుబాటులో లేకుండా పోతోందనీ, ఒకవైపు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తామని చెబుతూనే మరోవైపు క్రీడా సంఘాల నుంచి క్రీడాకారుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తుండడంతో నిజమైన క్రీడాకారులు క్రీడాభిమానులు స్టేడియంలో అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన డబ్బులు వసూలు కార్యక్రమం స్టేడియంలో క్రీడా సంఘాలకు పెద్ద తలనొప్పిగా మారింది. రోజుకొక పోలీస్ అధికారి వచ్చి క్రీడా సంఘాల మీద పెత్తనం చేస్తుండడంతో క్రీడాభివృద్ధి కుంటుపడుతుందన్నది స్పష్టంగా కనిపిస్తోంది. అనంతపురం అర్బన్ పరిధిలోని ప్రజాప్రతినిధులు స్టేడియం పై దృష్టి పెట్టకపోవ దంతో ఆ స్థానిక పోలీస్ బాస్ ఇష్టారాజ్యం గా అంతా నా ఇష్టం అన్నట్లుగా వ్యవహరించడంపై తీవ్ర దుమారం రేగుతోంది. ఇప్పటి వరకు మొత్తం క్రికెట్ అసోసియేషన్ పర్యవేక్షణలోనే లక్షలాది రూపాయలు నిధులను ఖర్చు చేసింది. అటువంటిది జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయాన్ని నేడు ధ్వంసం చేసి బయటకు పంపించడం పట్ల క్రికెటర్లు తీవ్ర ఆవేదనతో రగిలిపోతున్నారు

### సంజీవరెడ్డి స్టేడియం చరిత్రను ఒకసారి పరిశీలిస్తే..

అసలు సంజీవరెడ్డి స్టేడియం 1960 సంవత్సరంలో అప్పటి జిల్లా ఎస్పీ సల్దానా పర్యవేక్షణలో నగరంలోని ప్రముఖుల నుంచి నిధులను సేకరించి స్పోర్ట్స్ అథారిటీ ద్వారా కొంత నిధులు తీసుకొని నిర్మించారు. అప్పటి జిల్లా ఎస్పీ నే జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఆయన పర్యవేక్షణలో ప్రారంభమైన క్రికెట్ అసోసియేషన్ నేటికీ కూడా కొనసాగుతోంది. 1960లో ఆయన పర్యవేక్షణలో ఇరానీ ట్రోఫీ మ్యాచ్ సంజీవరెడ్డి స్టేడియంలో నిర్వహించారు. అటువంటి ఘనత కలిగినటు వంటి స్టేడియంలో నేడు క్రికెట్ కనపడకూడదు అనే విధంగా ఆ పోలీస్ బాస్ వ్యవహరించిన తీరు దుర్మార్గమైన చర్యగా క్రికెటర్లు అభివర్ణిస్తున్నారు. అనంతపురం నగరంలోని సంజీవరెడ్డి స్టేడియం నందు అన్ని క్రీడలు గత 60 సంవత్సరాలుగా ప్రతిరోజు నిత్యం క్రీడా సంఘాలు క్రీడాకారులు వేలాది మందిగా ఉదయము, సాయంత్రము ప్రాక్టీస్ చేసి ఎందరో జాతీయ అంతర్జాతీయ క్రికెటర్లను, వాలీబాల్, బాస్కెట్ బాల్ ఇతర క్రీడాకారులను తయారు చేసిన ఘనత సంజీవరెడ్డి స్టేడియంకు దక్కుతుంది.

### అధికారి దౌర్జన్యం..

సంజీవరెడ్డి స్టేడియంలో ఇటీవలనే అదనంగా పీటీసీ వైస్ ప్రిన్సిపాల్ గా వచ్చి బాధ్యతను తీసుకున్న ఆ అధికారి దౌర్జన్యంగా క్రీడాకారులందర్నీ క్రీడా సంఘాలు నిర్మించుకున్న భవనాలను స్వాధీనం చేసుకుంటూ క్రీడాకారులందరూ బయటకు వెళ్లి పోవాలని హుకుం జారీ చేయడం కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ క్రీడాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తూ క్రీడాకారులని ఎంతగానో ప్రోత్సహిస్తుంటే ఇటువంటి ఆ స్థానిక పోలీస్ బాస్ చేష్టల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోంది. గతంలో అప్పటి సీనియర్ పోలీస్ అధికారుల ప్రోత్సాహం, అనుమతితో లక్షలాది రూపాయలు వెచ్చించి జిల్లా క్రికెట్ అసోసియేషన్, మహిళా క్రికెట్ అసోసియేషన్ భవనాలను సంజీవరెడ్డి స్టేడియంలో నిర్మించడం జరిగింది. వాటిని కూడా బలవంతంగా ఖాళీ చేసి పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు. ఇది క్రికెటర్లకు క్రీడాకారులకు మనోవేదనను కలుగజేస్తున్నది. ప్రస్తుతం రాయదుర్గం ఎమ్మెల్యేగా ఉన్న కాలవ శ్రీనివాసులు గతంలో అనంతపురం ఎంపీగా పని చేసిన సమయంలో మహిళా క్రికెట్ అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. దేశంలోనే మొట్ట మొదటి మహిళా క్రికెట్ కోసం అనంతపురం సంజీవరెడ్డి స్టేడియంలో భవనం నిర్మించడం జరిగింది. మహిళ క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడే ఈ భవనాన్ని సైతం ఖాళీ చేయమనీ ఆ పోలీస్ బాస్ బలవంతం చేస్తున్నారనీ సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వం క్రీడలకు అనంతపురం క్రీడాకారులకు న్యాయం జరిగేలా సంజీవరెడ్డి స్టేడియంను జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో క్రీడలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, స్టేడియంలో కలెక్టర్ అనుమతులు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయాన్ని ధ్వంసం చేసి స్వాధీనం చేసుకున్న ఆ పోలీస్ బాస్ పై చర్యలు తీసుకోవాలని పలువురు అనంత క్రీడా అభిమానులు, అసోసియేషన్ నాయకులు కోరుతున్నారు.

### హోంమంత్రి, డిజిపి దృష్టి సారించేరా?

శనివారం అనంతపురం పర్యటనకు వస్తున్న హోం మంత్రి అనిత, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా సంజీవరెడ్డి స్టేడియం సమస్యపై దృష్టి సారించి క్రీడాకారులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ నాయకులతో పాటు పలు క్రికెట్ అసోసియేషన్ నాయకులు, క్రీడాకారులు, వాకర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బూదగవి రైతు సేవా కేంద్రం తనిఖీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదగవి రైతు సేవా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శుభకర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదులో సాంకేతిక లోపం తలెత్తుతోందని, రైతులు సమస్యను గమనించి రైతు సేవా కేంద్రం సిబ్బందికి సహకరించాలని కోరారు. సాంకేతిక సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని, సాధ్యమైనంత త్వరలో 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రక్రియను మీ స్థానిక రైతు సేవా కేంద్రాలలో పూర్తి చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని మండల వ్యవసాయ అధికారి శుభకర్ భరోసా ఇచ్చారు. అంతవరకు రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, సంయమనం పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షఫీ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మరో రెండు రోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్..



▸▸ మొదటి పేజీ తరువాయి

పార్టీ కోసం శ్రమించిన వారికి భరోసాగా నిలుస్తున్నారు. అందుకు తగ్గట్టుగా పార్టీ కోసం కరడుగట్టిన కార్యకర్తల పనిచేసిన వారికి న్యాయం చేసే విధంగా ముందుకు దూసుకు వెళ్తున్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటా కింద 5 ఎమ్మెల్సీ పదవులు కాల పరిమితి ముగియనున్నాయి. ఇందుకు సంబంధించి మరో రెండు రోజుల్లో అధికారికంగా షెడ్యూల్ విడుదల కానుంది. హిందూపురం పట్టణం కొల్లకుంట గ్రామానికి చెందిన వడ్డే అంజనప్ప ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు గా కొనసాగుతున్నారు.

2014 శాసనసభ ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బరిలోకి దిగి గెలుపొందారు. ఎమ్మెల్యే బాలయ్యకు అండదండగా కొల్లకుంట అంజనప్ప ఎన్నికల్లో పనిచేశారు. హిందూపురం నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అత్యధిక మెజార్టీ తో గెలుపొందడానికి కొల్లకుంట అంజనప్ప కృషి చాలా ఉందనే నియోజకవర్గ ప్రజల సైతం చర్చించుకుంటూ ఉంటారు కనుక. ఎలాంటి పదవులు ఆశించకుండా దాదాపు 30 ఏళ్లకు పైగా పార్టీ గెలుపే ధ్యేయంగా భావించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశాడని చెప్పవచ్చు. అంజనప్ప కృషిని గుర్తించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం 2014 రూలింగ్ లో సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ గా అంజనప్ప కు అవకాశం కల్పించాలని భావించినప్పటికీ అప్పట్లో కుదరలేదు. ఈసారి ఎలాగైనా వడ్డెర కులానికి చెందిన కొల్లకుంట అంజనప్ప కి ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించేందుకు అధిష్టానం సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. వస్తున్న మీకోసం పాదయాత్రలో తన వంతు ఆర్థికంగా పార్టీ కార్యక్ర మాల కోసం ఖర్చు చేశారు. యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ తోడుగా ఉమ్మడి జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాడు. నారా లోకేష్ తో కొల్లకుంట అంజనప్ప కు మంచి అనుబంధం ఉంది. తప్పకుండా నీకు న్యాయం చేస్తానని గతంలోనే అంజనప్ప కు నారా లోకేష్ హామీ ఇచ్చాడు. మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం లో హిందూపురం పార్లమెంటు మూడో స్థానంలో నిలిచింది. ఈ సభ్యత్వం కార్యక్రమానికి ప్రతి నియోజకవర్గంలోకి వెళ్లి జిల్లా అధ్యక్షులు హెూదాలో పార్టీకి చాలా శ్రమించాడని పార్టీ శ్రేణులు సైతం ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. రెండురోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో పార్టీ పెద్దలను కలవడానికి విజయవాడ కు వెళ్లాడు. ఇక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీర్వాదం సైతం అంజనప్ప కు ఉండడంతో హిందూపురానికి మరో పదవి వరించ నుందని తెలుగుదేశం పార్టీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ప్రస్తుతం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న కొల్లకుంట అంజనప్ప ఉమ్మడి జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలతో మంచి అనుబంధం ఉంది. వారందరూ కొల్లకుంట అంజనప్ప కు మద్దతు తెలుపుతున్నట్లు కూడా విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం.

## నార్పల మండలంలో యథేచ్ఛగా

# అక్రమ ఇసుక రవాణా..!



▸▸ మొదటి పేజీ తరువాయి

అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు తమ కళ్ళ ఎదుటనే అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఎందుకు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలను నార్పల మండల ప్రజలు,రైతులు వ్యక్తం చేస్తున్నారు.నార్పల మండలం ఇసుక రవాణాకు పెట్టింది పేరుగా నిలుస్తోంది.నార్పల మండలం లోని వాగులు,వంకల నుంచే కాక అక్రమ ఇసుక రవాణా శింగనమల మండలంలోని పెద్ద జలాలపురం, చీలేపల్లి, సోదనపల్లి, పోతురాజు కాలువ, పెరవలి, సలకంచెరువు, కొరివిపల్లి, జూలాకాలువ సమీపాల నుండి వాగులు, వంకలు, నదులు, పొలంగట్ల నుండి ఇసుక పుష్కలంగా దొరుకుతుంది.అతి తక్కువ కాలంలో అతి తక్కువ పెట్టుబడితో అక్రమ ఇసుక రవాణాతో ఎక్కువ లాభాలు గడించడంతో పాటు లక్షలు దండుకుంటున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. అయితే కొన్ని గ్రామాలలో ఇప్పటికే ఆయా గ్రామాల ప్రజలు,రైతులు అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడం జరిగింది. అక్రమ ఇసుక రవాణాతో సమీపంలోని బోరు బావులు ఎండి పోవడంతో పాటు తాగు,సాగునీటికీ తీవ్ర ఇబ్బందులు వస్తాయని గమినించి ఇసుక రవాణాను అడ్డుకున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రావాణాకు అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నార్పల మండల ప్రజలు కోరుతున్నారు.

అవును ఆ రెండు మండలాల ఇసుక వ్యాపారస్థులు ఓకటయ్యారా...ఇదేదో సినిమా డైలాగులాగా వున్న ఇది నిజమేనండోయి.నార్పల,శింగనమల మండలాల ఇసుక వ్యాపారస్థులు ఓకటయ్యారని చెప్పవచ్చును.ఎందుకంటే నార్పల మండలంలో ఇసుక చాలా తక్కువగా లభిస్తోంది.కానీ ఇసుక వ్యాపారం ఎక్కువగా వుంటుంది. శింగనమల మండలంలో ఇసుక పుష్క లంగా లభిస్తుంది.కానీ ఇసుక అమ్ముడు పోయేది తక్కువగా వుంటుంది.అందుకనే రెండు మండలాల ఇసుక వ్యాపారస్థులు, ట్రాక్టర్లు,టిప్పర్ల యాజమాన్యులు ఓకటై అంతా కలిసి రెండు మండలాల నుండి 24గంటలు అక్రమ ఇసుక రవాణా చేస్తూ లక్షలు గడిస్తున్నారనే విమర్శలున్నాయి.శింగనమల మండలం నుండి నార్పల మండలంలో అక్రమ ఇసుకను రవాణా చేసి శింగనమల వ్యాపారస్థులు అమ్మవచ్చును.దానికి నార్పల మండల వ్యాపారస్థులు ఏటువంటి అభ్యంతరం తెలపకూడదు.అలాగే నార్పల మండల ఇసుక వ్యాపా రస్థులు శింగనమల నుండి అక్రమ ఇసుక రవాణా చేసుకోవచ్చును.దీనికి శింగనమల మండల వ్యాపారస్థులు అడ్డు చెప్పరు.దీంతో వీరి ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలాగా జరుగుతోంది. అధికారులు చోద్యం చూస్తున్నారా...ప్రభుత్వ ఆదాయ వనరులకు ఇబ్బంది లేకుండా మరియు ప్రభుత్వ ఆదాయ వనరులు అక్రమంగా తరలిపోకుండా చూసుకోవాల్సిన అధికారులు అక్రమ ఇసుక యదేచ్ఛగా తరలిపోతున్న నిజంగానే చోద్యం చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ,మైన్స్ అండ్ జ్యూయాలజిశాఖ అధికారులు, పోలీస్ శాఖ వీరందరు కూడా వారి కళ్ళ ఎదుటనే అక్రమంగా ఇసుక రవాణా అవుతున్న పట్టించుకోక పోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు అక్రమ ఇసుక రవాణా జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని నార్పల మండల ప్రజలు,రైతులు కోరుతున్నారు.

## భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భౌతిక శాస్త్ర విశిష్టతను, కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప భౌతిక శాస్త్రవేత్త సర్ చంద్రశేఖర వెంకట రామన్ ( సివి రామన్ ) అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రామకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని ప్రిన్సిపల్ జి. రామకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భౌతిక శాస్త్ర అభివృద్ధిలో రామన్ విశేష కృషి చేసి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి సాధించి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితిగా వస్తోందని చెప్పారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకొని డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వకృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ టీ. ఎన్ మస్తానప్ప, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కె ఎం రాజేష్, అధ్యాపకులు డాక్టర్ ఆదినారాయణ, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ వెంకట రాముడు, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ జె. కృష్ణవేణి, కే సుజాత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవు - ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ రవిచంద్ర



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఎలాంటి వారైనా నాటు సారా తయారీకి పాల్పడినా, నాటు సారా అమ్మకాలు జరిపినా అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించి వారిపై కేసు నమోదు చేస్తామని ఉరవకొండ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ రవిచంద్ర హెచ్చరించారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండల కేంద్రం నిమ్మగంటి కాలనీలో శుక్రవారం నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారా నియంత్రణపై గ్రామస్తులకు ఇన్స్పెక్టర్ రవిచంద్ర గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ తో కలిసిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ఆర్ రవిచంద్ర మాట్లాడుతూ నాటు సారా తాగితే కలిగే అనర్థాలను, ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ప్రతి ఒక్కరూ నాటు సారాకు దూరంగా ఉండాలని సూచించారు. నాటు సారా తయారీదారులు, వారికి బెల్లం సరఫరా చేసే వారి వివరాలు ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని, అలాంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, వీఆర్వో రంగయ్య, గ్రామస్తులతో కలిసి నవోదయం కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి నవోదయ కార్యక్రమం అమలుకు చర్యలు చేపడతామని చెప్పారు. అనంతరం నవోదయం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోతులయ్య, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం భాష్యం విద్యాసంస్థల నందు సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎంసెట్ కమిటీ మెంబర్, రిటైర్డ్ జువాలజీ లెక్చరర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.పిల్లలకి చదువులతో పాటు విజ్ఞానం కూడా చాలా అవసర మని విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ప్రాజెక్ట్‌ను చూసి చాలా సంతోషపడ్డారు. విజ్ఞాన ప్రదర్శనలో పిల్లలు పాల్గొన్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన విద్యార్థులు తల్లిదండ్రులకు భాష్యం విద్యా సంస్థల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. కార్యక్ర మంలో చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్, రాయలసీమ సీఈవో అనిల్ కుమార్, అనంతపురం జోన్ జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపల్స్ బాలకృష్ణ, హెచ్ఎం, సిబ్బంది విద్యార్థులు పాల్గొని నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు.

## మారెన్నా బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైసీపీ సీనియర్ నాయకుడు బ్యాంకు మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారేన్న బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం శుక్రవారం శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు నిర్వహించారు. కనేకల్ గ్రామంలో వెలిసిన శ్రీ వడియార్ శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి అమావాస్య రోజున మధ్యాహ్నం పూట స్వామివారి సన్నిధిలో దాతలు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించబడును. అలాగే ఈ శివరాత్రి అమావాస్య సందర్భంగా శ్రీ చిక్కణేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మారంపల్లి మారేన్న బ్రదర్స్ వారి కుటుంబం వారు అనంతరం వీరి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించినారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమం భాగంలో ప్రజలు కొన్ని వందల సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానం చేసిన దాత మారేన్న దంపతులను అలయ కమిటీ వారు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు.

## సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపాలి

### ఎస్సీ, ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేయవద్దు - ట్రైనింగ్ డిఎస్పి పి అశ్రఫ్ అలీ, ఎస్ఐ శివ, తహసిల్దార్ షర్మిల



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** సమాజానికి సవాలుగా మారిన అంటరానితనాన్ని సమూలంగా రూపుమాపి అందరూ సమానంగా సమైక్యంగా జీవించాలని ట్రైని డిఎస్పి అస్రఫ్ అలీ మరియు తహసిల్దార్ షర్మిల, ఎస్ఐ శివ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఎన్ గుండ్లపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ యందు పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులను కాపాడుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని, చిన్న కులాల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్టం ప్రకారం శిక్షించబడతారని, కొందరు పెత్తందారుల కోసం ఎస్సీ ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేసి అమాయకులపై కేసులు పెట్టి చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారని, ఏ సమస్య అయినా చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలని చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి నెల చివరి రోజున సివిల్ రైట్స్ డే ను కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. గ్రామస్తులు కూడా పలు సమస్యలపై అధికారులకు విన్నవించగా వాటిని కూడా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సబ్ డివిజనల్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్ మాట్లాడుతూ ఎన్ గుండ్లపల్లి గ్రామంలో ఒక ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయిందని బాధితులు కూడా ప్రభుత్వం నుంచి రావలసిన కాన్పెన్సు అమౌంటు 75 వేల రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో లు ఈశ్వర్ రెడ్డి, వెన్నెల మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

అందరి మన్ననలు పొందుతూ...

# సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ..

## కూడేరు మండలంలోని భూ సమస్యలపై అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ప్రత్యేక దృష్టి



**కూడేరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి ఐఏఎస్ క్యాడర్ లో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ బి వినూత్న నెల రోజుల కిందట బాధ్యతలు స్వీకరించిం ది.అప్పటి నుంచి మండలంలోని ప్రజలతో మమేకమై రెవెన్యూ కార్యాలయానికి వివిధ భూ సమస్యలతో వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యలు సాధరంగా వింటూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కారం చూపిస్తుంది.అందుకని మండలంలోని ప్రజలు అసిస్టెంట్ కలెక్టర్ ను కొనియాడుతున్నారు.ఈ విషయమై విలేక రుల బృందం ఆమె ఛాంబర్లో కలవగా తను మాట్లాడుతూ ఇంతకు ముందున్న రెవిన్యూ సిబ్బంది సరిగ్గా పనిచేయకపోవడం వలన భూ సమస్యలు పేరుకుపోయాయాని వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నానని తెలుపుతూ ఇందులో ముఖ్యంగా రైతులకు సంబంధించిన భూ సమస్యలు, వెబ్ ల్యాండ్ కరెక్షన్స్,మ్యుటేషన్, పాస్ బుక్కులు, భూమి సరిహద్దులు, రస్తావివాదాలు వంటి వాటిని తగు ఆధారాలతో వస్తే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి దానిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటు న్నానని తెలిపారు.మండలంలోని పలు భూ సమస్యల కారణంగా కలెక్టర్ ప్రత్యేకంగా ఇక్కడకు నియమించినట్లు తెలిపారు.కూడేరులో పని చేస్తున్న అనుభవాన్ని ఇక్కడి ప్రజల ప్రేమాభిమానల్ని ఎప్పటి మర్చిపోలేని గ్రేట్ ఎక్స్పిరియన్స్ అన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో సైన్స్ దినోత్సవం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల జియాలజీ విభాగం వారు భూ విజ్ఞాన శాస్త్ర ఎగ్జిబిషన్ను నిర్వహించారు. మొదటి, రెండవ సంవత్సరానికి చెందిన పిల్లలు రకరకాల నమూనాలతో అందరినీ ఆకట్టుకున్నారు. భూమి ఉద్భవము జియలాజికల్ టైమ్ స్కేల్, వాటర్ షెడ్ మేనేజ్మెంట్, రైన్ వాటర్ హార్వెస్టింగ్, వాటర్ డిటెక్టర్, ఓపెన్ కాస్ట్ మైనింగ్, అండర్ గ్రౌండ్ మైనింగ్, క్లైమేట్ చేంజెస్ మొదలైన ఎన్నో పద్ధతులపై విద్యార్థులు అవగాహన కల్పించారు ఈ సైన్స్ ఎగ్జిబిషన్కు న్యాయ నిర్ణేతలుగా కోఆర్డినేటర్ డాక్టర్ జితేంద్ర, మ్యాథ్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ నాగ శశికళ వ్యవహరించారు. కార్యక్రమంలో బొటని శ్రీదేవి జువాలజీ డిపార్ట్మెంట్ నుండి డాక్టర్ రాజశేఖర్ డాక్టర్ జి ఎల్ ఎన్ ప్రసాద్ కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణాను అడ్డుకోవాలి

### ఎక్సైజ్ చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి బి రామ్మోహన్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల సరిహద్దుల్లో అక్రమ మద్యం రవాణా ను అడ్డుకునేందుకు ప్రత్యేకంగా నిఘా ఉంచాలని జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి రామ్ మోహన్ రెడ్డి సూచించారు. నియోజకవర్గ పరిధిలోని విడపనకల్ మండలంలోని విడపనకల్, డోనేకల్ ఎక్సైజ్ చెక్ పోస్టులను ఎక్సైజ్ అధికారి బి రామ్మోహన్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. చెక్ పోస్ట్ పనితీరు పరిశీలించి చెక్ పోస్ట్ అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. చెక్ పోస్ట్ పరిధిలో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరును ఆరా తీశారు. కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అక్రమంగా తరలించే కర్ణాటక మద్యాన్ని అడ్డుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో అనంతపురం ఈఎస్టిఎఫ్ ఇన్స్పెక్టర్ జయానాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా మద్దానేశ్వర స్వామి రథోత్సవం

### హాజరైన మాజీ ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని 74 ఉడేగోళం సమీపంలో వెలిసిన మహిమాన్వితుడు శ్రీ మద్దానేశ్వరస్వామి రథోత్సవం అశేష భక్తజన సందోహం మధ్య శుక్రవారం కనులపండువగా జరిగింది. రథోత్సవం సందర్భంగా స్వామి వారి ఆలయంలో అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం గంగాపూజ, గణపతి హెూమం, నవగ్రహ హెూమం, రుద్ర హెూమం, వాస్తు శాంతి హెూమం, బిల్వార్చన తో పాటు పూర్ణాహుతి హెూమం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు రథోత్సవాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. రథోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, పాటిల్ సదాశివారెడ్డి, ఉపేంద్ర రెడ్డి, మాధవరెడ్డి, మురడి వెంకటరెడ్డి, ఆనందరెడ్డి, మున్సిపల్ చేర్మెన్ పొరాళు శిల్ప , గ్రామ సర్పంచ్ దురుగమ్మ తో పాటు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు ప్రత్యేకంగా ముస్తాబు చేసిన స్వామివారి మూల విరాట్టును వల్లకోత్సవం లో ప్రతిష్టించి, శివనామస్మరణతో రథోత్సవం వరకు ఊరేగించారు. మాజీ ఎమ్మెల్యే కాపు కూడా స్వామివారి పల్లకోత్సవాన్ని మోశారు. అనంతరం హరహరమహాదేవ , శంభోశంకర అనే నినాదాలతో రథోత్సవాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి అనంతరం పాల్గుణశుద్ధ పాఢ్యమి సందర్భంగా కన్నులపండువగా జరిగే ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుండే కాక కర్నాటక నుండి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహ ణాధికారి నరసింహారెడ్డి, కమిటీ అధ్యక్షులు బసవరాజు, సహకార సంఘం మాజీ అధ్యక్షులు జయణ్ణ అధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ, ప్రసాద వినియోగంగావించారు. రథోత్సవం అనంతరం 10 రోజుల పాటు పశువుల జాతర కూడా జరుగుతుందని , అందుకోసం ఏర్పాట్లు చేసినట్లు ఈఓ నరసింహారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు బసవరాజు తెలిపారు.

### వేలంలో స్వామి వారి పటం (పతాకం) వేలం:

ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవంపై ఏర్పాటు చేసిన పతాకాన్ని (స్వామి వారి పటం) ప్రతి సంవత్సరం బహిరంగంగా వేలం వేయడం ఆనవాయితీ. వేలంలో దక్కించుకున్న భక్తులు పతాకాన్ని వారి ఇళ్లల్లో పెట్టుకుని పూజలు చేస్తే అరిష్టాలు తొలుగుతాయని, అష్టశ్వర్యం సిద్ధిస్తాయని నానుడి. ఈ సంవత్సరం ఆ పతాకాన్ని కర్నాటకకు చెందిన ఐనల్లి వీరభద్రప్ప వేలంలో రూ.30 వేలకు దక్కించుకున్నారు. రథోత్సవం అనంతరం రెండుమూడు రోజుల్లో పతాకం దక్కించుకున్న వారిని పిలిచి, ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అప్పగిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షులు బసవరాజు తెలిపారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ జయానాయక్ అద్వర్యంలో పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్యుత్ శాఖలో శివగామి..

▸▸ మొదటి పేజీ తరువాయి

### లేబర్ చట్టానికి తూట్లు పొడిచిన వెనకేసుకొస్తున్న వైనం..

ప్రభుత్వ శాఖలో విధులు నిర్వర్తించే సగటు అటెండర్ నుంచి ఆ శాఖ సర్వోన్నత అధికారి వరకు అందరికీ ఓకే రూల్ వర్తిస్తుంది. అయితే.. విద్యుత్ శాఖలోని ఉన్నత అధికారినిగా పనిచేస్తున్న అరుణిమ కిందిస్థాయి అధికార సిబ్బంది ఏకంగా 12 గంటలు పని చేయాలని ఓ అనధికార ఉత్తరవే ఇచ్చారంటే ఏమనుకోవాలి..? లేబర్ చట్టానికి తూట్లు పొడుస్తూ.. ఆ ఉత్తర్వు కాపీని ఏకంగా అనంతపురం విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కు కూడా పంపారంటే ఆమె ఎంత ఘటికురాలో అర్థమవుతుంది.

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉద్యోగ సిబ్బందిని వేధించిన పట్టించుకోరా..? హ్యూమన్ రైట్స్ సభ్యులు ఫిర్యాదు చేసినా చర్యలు నిల్..!!

అనంతపురం విద్యుత్ శాఖలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ ఉద్యోగులు అంటే కొందరు అగ్రవర్ణ అధికారులకు ఎంత చులకన భావము ఆ శాఖ అధికార సిబ్బందిని అడిగితే స్పష్టమవుతుంది. విధి నిర్వహణ పేరిట వేధింపులకు పాల్పడుతున్న అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. ఇక అరుణిమ విషయంలో ఇప్పటికే హ్యూమన్ రైట్స్ సభ్యులు విద్యుత్ శాఖలోని కిందిస్థాయి అధికారుల సిబ్బందిని వేధింపులకు గురి చేయడం పట్ల ఫిర్యాదు చేసినా.. చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఎందుకు ఆమె పట్ల అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలి.



అప్పటి ఎస్ఎఓ బాలాజీకి ఫిర్యాదు చేస్తున్న హ్యూమన్ రైట్స్ సభ్యులు

### విద్యుత్ శాఖ తిరుపతి కార్పొరేట్ కార్యాలయమైనా స్పందిస్తుందా..?

లేబర్ చట్టానికి తూట్లు పొడిచిన అధికారిని అరుణిమాపట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ జి హుజూర్ అంటు అనంతపురం విద్యుత్ శాఖ ఏనాడో తొత్తుగా మారిపోయిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రూల్ ఆఫ్ సివిల్ కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతూ ఉత్తర్వులు ఇచ్చిన వ్యవహారంపై విద్యుత్ శాఖ తిరుపతి కార్పొరేట్ కార్యాలయమైన స్పందిస్తుందా..? లేక ఆమె బంధువు ఆ కార్యాలయంలోనే ఉండడంతో వెనకేసుకొస్తుందా..?

# వెల్డన్ మురళి..

## పేద విద్యార్థినులకు అండగా జేఎల్..

### ఎంసెట్, నీట్, పాలిటెక్నిక్ ఏపీఆర్జేసీ ఆర్జిటి త్రిబుల్ ఐటీ కోచింగ్ కు ఉచిత శిక్షణ...

గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు హాస్టల్ వసతి



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ జే ఎల్ మురళీధర్ పేద విద్యార్థుల విద్యోన్నతికి విశేష కృషి చేస్తున్నారు. ఒక పూట కడుపు నింపే అన్నదానం కన్నా.. జీవితాంతం ఆకలి తెరిచే విద్య దానం గొప్పదని సంకల్పించిన జెఎల్ మురళి పేద విద్యార్థినిల ఉన్నత విద్యకు బాటలు వేస్తున్నారు. పదవ తరగతి, ఇంటర్ తర్వాత ఉన్నత చదువులు చదవాలన్న సంకల్పంతో సొంత ఖర్చులతో ఎంసెట్, నీట్, పాలిటెక్నిక్ ఏపీఆర్జేసీ ఆర్జిటి త్రిబుల్ ఐటీ కోచింగ్ కు ఉచిత శిక్షణ ఇప్పించేందుకు ముందుకు వచ్చారు. అనంతపురం జి.ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న శేఖర్ కోచింగ్ సెంటర్ ద్వారా తర్ఫీదు ఇప్పించనున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పేద బాలికలకు ఉచితంగా హాస్టల్ వసతి కూడా కల్పించనున్నట్లు జేఎల్ మురళీధర్ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత శిక్షణ కొరకు 9440045441 నంబర్ కు కాల్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.




## మండలంలో ఘనంగా సైన్స్ దినోత్సవం

### విద్యార్థులు శాస్త్రీయదృక్పథం అలవరుచుకోవాలి

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** విద్యార్థులందరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పలువురు ఉపాధ్యాయులు సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల,శ్రీ రాధాస్వామి ఇంగ్లీష్ మీడియం స్కూల్, మాయదారలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాస్వామి విద్యాలయంలో పలువురు విద్యార్థులకు వ్యాసరచన వకృత్వపు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఆయా పాఠశాలలో హెడమాస్టర్స్ శోభనబాబు, నలపుల విజయభాస్కర్, శ్రీమతి సుశీలరాజు ఆధ్వర్యంలో సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలు ఉంచి ఆయన దేశాన్ని ఖండించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల శాస్రీయ దృక్పథం అలవరచుకోవాలని, విద్యార్థుల ఉజ్వలభవిష్యత్ కు సైన్స్ తోడ్పాటు అవసరం అన్నారు. ప్రతి విద్యార్థి సొంతంగా సైన్స్ ప్రాజెక్ట్స్ చేయడంవల్ల వారిలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు బీసీ తిమ్మప్ప లింగారెడ్డి, సరోజ, మైలారప్ప, ధనుంజయ, మారుతి, దిల్లిప్ రంగనాయకులు,లక్ష్మణమూర్తి, హనుమంతరా యుడు, యామిని, ఉమా, తేజస్విని, సౌమ్య, శిల్ప, కేరళ టీచర్స్ అంకోలాచిన్ను, స్నేహ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## సెయింట్ అగస్టీయన్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### - ఆకట్టుకున్న నమూనాలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం సెయింట్ అగస్టీయన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కరస్పాండెంట్ సుజాత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సన్స్ ఎగ్జిబిషన్ కు సోషియల్ వర్కర్ రవికాంత్ రమణ ముఖ్య అథితిగా హాజరై విద్యార్థినీ విద్యార్తులు ఏర్పాటు చేసిన సైన్స్ నమునాలను ప్రారంభించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ లోవిద్యార్థినీ విద్యార్థులు ఆకట్టుకునేలా నమూనాలను ప్రద ర్శించారు. ఆకట్టుకునేలా ఆలోచింపజేసేలా నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులను పాఠ శాల యాజమాన్యం అభినందించింది. సైన్స్ మన జీవితాలపై చూపిన ప్రభావాన్ని గుర్తు చేసేందుకు విద్యార్థులు సైన్స్‌ను చదవడానికి, ఆ రంగం పట్ల ఆసక్తిని పెంచు కోవడానికి ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవం గా జరుపుకుంటారని కరస్పాండెంట్ సుజాత పేర్కొన్నారు. సైన్స్ పరిజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ చిన్నతనం నుంచి అలవర్చు కోవాలన్నారు. సైన్స్ పరిజ్ఞానంతోనే దేశం అన్ని రంగాల్లోనూ ముందుకెళుతుందని ఆమె తెలియజేశారు.

## సరస్వతి విద్యా మందిరంలో జాతీయ సైన్స్ దినోత్సవం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకుని చిన్నారుల వైజ్ఞాన ప్రదర్శన మేళాను నిర్వహించారు. చిన్నారుల ప్రదర్శనలను తిలకించేందుకు ఆత్మీయ అతిథిగా, జడ్జిగా నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మల మురళి, కె రాఘవయ్య (రిటైర్డ్ ఎంఈఓ), సుబ్బారావు (రిటైర్డ్ డైట్ లెక్చరర్), వరలక్ష్మి (రిటైర్డ్ సైన్స్ లెక్చరర్), బదరీనాథ్ (రిటైర్డ్ హెచ్ఎం), డి వెంకటేశ్వర్లు (రిటైర్డ్ హెచ్ఎం), శివప్రసాద్, నాగభూషణం (రిటైర్డ్ హెచ్ ఎం ) హాజరై చిన్నారుల ప్రదర్శనలను తిలకించారు. చిన్నారుల ఉద్దేశించి చక్కని ప్రసంగాన్ని అందించారు చిన్నారుల ప్రతిభాపాటవాలకు, వాగ్ధాటికి మంత్రముగ్దులై బహుమతులు ప్రదానం చేశారు.

## ఎస్ఈ భాస్కర్ రావు, ఈఈ రాధా కృష్ణల సేవలు అభినందనీయం

### - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర పాలక సంస్థలో ఎస్ఈ భాస్కర్ రావు,ఈఈ రాధా కృష్ణలు అందించిన సేవలు అభినందనీయమని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు.నగర పాలక సంస్థ ఎస్ఈ భాస్కర్ రావు,ఈఈ రాధా కృష్ణల పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంత సాహిత్య,కోగటం విజయ భాస్కర్ రెడ్డిలతో కలసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని అయితే వారి విధినిర్వహణలో వారు చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. నగర పాలక సంస్థలో ఎస్ఈ భాస్కర్ రావు,ఈఈ రాధా కృష్ణ లు అందించిన సహకారం మరువలేనిదన్నారు.వారి శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్. కమల్ భూషణ్,డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు,నెల్లూరు కార్పొరేషన్ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ మోహన్ ,ఈఈ షాకిర్ హుస్సేన్,డిఈ నరసింహులు,ఆర్ఓ విజయ్ కుమార్ ,అకౌంటెంట్ దేవ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి

### - జాతీయ సైన్స్ దినోత్సవంలో ఎస్వీ కళాశాల వైస్ చైర్మన్ శ్రీ చధర్ రెడ్డి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సాంకేతిక రంగాలకు సంబంధించి నూతన పరిశోధనల్లో పురోగతి సాధిస్తేనే వైజ్ఞానిక ప్రగతి సాధ్యమని ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాల లో జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ నూతన పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంపొం దించడం విద్యాసంస్థల ప్రథమ కర్తవ్యమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ దేశీయంగా యువత శాస్త్ర పరిశోధనల వైపు ఆకర్షి తులయ్యేలా కృషి చేయాలన్నారు. ప్రకృతిలో ఎన్నో విషయాలు దాగి ఉన్నాయని వాటిపై విద్యార్థులు నిరంతరం పరిశోధనల వైపు మొగ్గుచూపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎ. శ్రీనాథ్, అధ్యాపకులు జూలియస్ ఇసాక్ రాజ్, ఎస్.పురుషోత్తం, బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నైతిక విలువలతోనే సమున్నత జీవితం

### - మతసామరస్య సదస్సులో పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ ఆలీషా సద్గురువులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నైతిక విలువలు, క్రమ శిక్షణ జీవితం అలవరచుకుంటేనే ఉత్తమ జీవితం ప్రాప్తించగలదని శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మికపీఠం నవమ పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ ఆలీషా సద్గురువులు అన్నారు. డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక లలితకళాపరిషత్తు వేదికగా 'భారతదేశం-మతసామరస్యం' అనే అంశంపై సదస్సు శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆకాశవాణి సీనియర్ వ్యాఖ్యాత డాక్టర్ జగర్లపూడి శ్యామసుందరశాస్త్రి అధ్యక్షత వహించారు. పీఠం పరిచయాన్ని రియాజుద్దీన్ చేయగా, అనంత ప్రేరణ, పీఠంతో అనంతకు ఏర్పడిన బాంధవ్యాన్ని గుంటి మురళీకృష్ణ వివరించారు. పిఠాపురం నుండి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సద్గురువులు డాక్టర్ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒకటే అన్నారు. మతం ఏదైనా మానవత్వమే బోధిస్తుందన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించి, ఆధ్యాత్మిక చింతనతో సేవా మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె.ఎల్.మురళీధర్, లలిత కళాపరిషత్ కార్యదర్శి, సీనియర్ న్యాయవాది గాజుల పద్మజ, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, సీనియర్ రచయిత డాక్టర్ పతికి రమేష్ నారాయణ ఆత్మీయ అతిథులుగా హాజరై ఉత్తమ సమాజ నిర్మాణంలో అందరూ బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. దాయన చంద్ర జీ, ద్విభాషాకవి జూటూరు షరీఫ్ ఆత్మీయ వచనాలతో



ఆకట్టుకున్నారు. అంతకు ముందు సంధ్యామూర్తి శిష్యబృందం గురుస్తుతిపై శాస్త్రీయ నృత్యంతో అద్భుత అభినయం ప్రదర్శించి అలరించారు. సైన్సు ఫేర్ విజేతలను స్వామీజీ, ఇతర అతిథులు అభినందించి బహుమతులందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను, పుస్తక ప్రదర్శనను అందరూ ఆసక్తిగా తిలకించి పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం ఉమర్ ఆలీషా సద్గురువులను అనంత సాహితీ సంస్థల ప్రతినిధులు, కళాకారులు ఘనంగా సత్కరించారు. ఉమర్ ఆలీషా స్వామి పెయింటింగ్ చిత్రాన్ని చింతా వెంకటేశ్వర్లు బహుకరించారు.ఈ కార్యక్రమంలో సాహితీ సమితి సభ్యులు ఆకుల రఘురామయ్య, తోట నాగరాజు, సుంకర రమేష్, శ్రీకాంత్, చెట్ల ఈరన్న, శివ, డాక్టర్ నగరూరు రసూల్, సాకే శ్రీహరిమూర్తి, బడా శ్రీనివాసరెడ్డి, హరికిషోర్, దాసన్నగారి కృష్ణమూర్తి, డాక్టర్ నానీల నాగేంద్ర, నెహ్రూ యువకేంద్రం డీడీవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మాత, శిశు మరణాలు నివారించాలి : డిఎంహెచ్ఓ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మాత శిశు మరణాలు నివారించాలని డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి ఆదేశించారు. శుక్రవారం నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో డిఎంహెచ్ఓ అధ్యక్షతన జనవరి మాసంలో జిల్లాలో మాతృమరణాలు మరియు శిశు మరణాలు జరగడానికి గల కారణాలపై ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మాత మరణాలు, శిశుమరణాలు నివారించాలని, శిశు మరణం కానీ, మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి, మరణానికి గల కారణాలు తెలుసుకొని మరోసారి అలాంటి కారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐసిడియస్ ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్తహీనతతో బాధపడకుండా చూడాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారాలలోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు, వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని, ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని సూచించారు. రక్తహీనత వున్నా, గుండె సంబంధిత సమస్యలు వున్నా, తక్కువ ఎత్తు, తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా, బిడ్డ పెరుగుదల



లేకపోయినా, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యసేవలు అందించాలన్నారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ వైద్య సిబ్బందికి, గర్భిణీ లకు, తల్లి బిడ్డకు సంబంధించిన ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని, ఏ శిశు అయినా నెలలు నిండక పుట్టినా, లేదా తక్కువ బరువుతో పుట్టినా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నా, యన్ఆర్సిలో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించకూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. పాల్ రవికుమార్, స్రీ వ్యాధి నిపుణులు డా.ఇందిరా ప్రియదర్శిని, చిన్న పిల్లల వ్యాధి నిపుణులు డా. ప్రత్యూష, మత్తు మందు నిపుణులు డా.జగదీష్, వాక్సిన్ స్టోర్ మేనేజర్ బివి.రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి చండీహోమం



లేపాక్షి, మేజర్ న్యూస్:మహాశివరాత్రి ఉత్సవాలు పురష్కరించుకుని లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయం లో శుక్రవారం దుర్గాదేవి అమ్మవారికి చండి హోమంను ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహామూర్తి పర్యవేక్షణలో వేదపండితులు సునీల్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు నిర్వహించారు. రాక్షసులను సంహరించడానికి దుర్గాదేవి చండి అవతారంలో అవతరించి చండియాగం వారిని సంహరి స్తుందని ఆగమీకులు తెలిపారు. వేదపండితులు హోమాలను నిర్వహించి అమ్మ వారిని ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం శివపార్వతులను సింహవాహనోత్సంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప, లలితమ్మ దంపతులు హోమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి , మాజీ ఎంపీపీ ఆనంద్, అన్నదాన కమిటీ సభ్యులు గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పురపాలక సంఘం పరిధిలో 8వ వార్డు నందు ఉన్న భాష్యం పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా భాష్యం స్కూల్ చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, సిఈఓ అనిల్ కుమార్, జెడ్ఈఓ రవి వర్మ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ప్రత్యేక అతిథి గా పాల్గొన్నారు. అనంతరం సైన్స్ ఫెయిర్ లో విద్యార్థినీ విద్యార్థులు కనబరచిన ప్రతిభను చూసి అభినందించారు. భాష్యం పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థి భవిష్యత్ లో అగ్రస్థానంలో నిలబడుతారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, నాగేంద్రమ్మ, ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మూర్తి, హెడ్ మాస్టర్ సల్మా, ఉపాధ్యాయిని ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సాదా సీదాగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**-ఐదుఅంశాలతో మమ అనిపించిన సభ్యులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం సాదా సీదాగా జరగ్గా కేవలం 5 అంశాలతో మమఅనిపించారు. చైర్పర్సన్ కాచర్ల లక్ష్మీ ఆద్యక్షతనకౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో 21 అంశాలతో నిర్వహించగా కేవలం ఐదు అంశాలపై ప్రస్తావించి మమఅని పించారు. సమావేశం ప్రారంభం కాగానే 7,14 అంశాలలో 2016-17 సం వత్సరంలో ఎన్ఆర్డీఎఫ్ కింద చేసిన పనులకు సంబంధించి బిల్లులు మున్సిపల్ సాదారణ నిధుల నుంచి మంజూరు చేయాలని అజెండాలో ఉండటంతో మొదటగా 37 వార్డు కౌన్సిలర్ చందమూరి నారాయణరెడ్డి వ్యతిరేకించగా మిగిలినకౌన్సిలర్లు కూడా అప్పట్లో చేసిన బిల్లులకు మున్సిపల్ నిదులలో ఎలా బిల్లులు మంజూరు చేస్తారని కమిషనర్ ప్రమోద్కుమార్ను ప్రశ్నించారు. ఈ రెం డు తీర్మానాలను మెజారిటీ కౌన్సిలర్లు వ్యతిరేకించడంతో చైర్పర్సన్ రిజెక్టు చేశారు. ఆదేవిధంగా మున్సిపాలిటీలోని ట్యాంక్లను ఎప్పుడు శుభ్రం చేసు బిన్నారు. ఎవరి పర్యవేక్షణలో ఉన్నాయని ప్రశ్నించారు. ట్యాంక్లు శుభ్రంగా చేసేసమయంలో ఆయా వార్డుల కౌన్సిలర్లకు తెలియజేయాలన్నారు. రిజిస్టర్లో మాత్రం శుభ్రం చేసినట్టు రాసుకుంటే ఎలా. అసలు ట్యాంక్లు శుభ్రం చేస్తున్నారని మాకు నమ్మకం ఏమిటని చందమూరి నారాయణరెడ్డి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కమిషనర్ ఇక నుంచి ట్యాంక్లు శుభ్రం చేసే సమయం లో కౌన్సి లర్లకు తెలియజేస్తామన్నారు. అదేవిధంగా మరో కౌన్సిలర్ నీలూరి వెంకటరాముడు మాట్లాడుతూ... కదిరిగేటు వద్ద ఫ్లైఓవర్ణి పనులు జరుగుతున్నాయని అయితే వన్వే ఉండటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని, దీంతోప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు రోజులక్రితం ఓ య ఎవకుడు కూడా టిప్పర్కిందపడి చనిపోయాడన్నారు. కావున ట్రాఫికిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్కు విన్నవించారు. వైఎస్ఆర్ జంక్షన్లో హైమాక్స్ లైట్లు వెలగలేదని, కొత్త లైట్లు ఏర్పాటుచేయాలని కౌన్సిలర్ పురుషోత్తంరెడ్డి విన్నవించారు. స్పందించిన కమిషనర్ కొత్తవాటికి ఆర్డర్ పెట్టామని 10 రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సమావేశంలో టీపీఓ విజయబాస్కర్, వైస్చర్మనం షాద్బోగం, కౌన్సిలర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్సన్, కేశవ పాల్గొన్నారు.

# మానవాళి సమస్యలకు పరిష్కారం చూపేది సైన్సే

**- జన విజ్ఞాన వేదిక**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మానవాళి అన్ని సమస్యలకు పరిష్కారం చూపేది సైన్సే అని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ విక్రాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సూర్య స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నరేంద్రబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పరిణామ క్రమంలో మానవ జీవితానికి, సైన్సుకు విడదీయ రాని బంధం వుందనీ,మానవ వికాసం సైన్సుతోనే సాధ్యమయిందన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ ప్రతి ఏటా శాస్త్ర, సాంకేతికతల ప్రచారానికి, శాస్త్రీయ దృక్పథం ప్రచారానికి ఫిబ్రవరి 28 న జాతీయ సైన్సు డే ను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు.తదుపరి డాక్టర్ ఆదిశేషు చేసిన మ్యాజిక్ విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సూర్య స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర బాబు, జెవివి లోకేష్, ఉపాధ్యాయులు ప్రభావతి, జాహ్నవి, శీనా, శ్యామల, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దాం

**- ఎంపిడిఓ నరేంద్ర కుమార్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వేసవిలో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా సమిష్టి గా కృషి చేద్దామని ఎంపిడిఓ నరేంద్ర కుమార్ అన్నారు. మండల ప్రజా పరిషత్ లో సెక్రటరీ లు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు త్రాగు నీటి సరఫరా పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడడంలో నాయకులు, అధికారులు సమిష్టి కృషి చేద్దామని మండల అభివృద్ధి అధికారి నరేంద్ర కుమార్ సూచించారు. మండలాధ్యక్షురాలు ప్రమీళ మూర్తి అధ్యక్షతన తాగునీటి సరఫరాపై అధికారులు, నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఓ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ వేసవిలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని సర్పంచులు, కార్యదర్శులు వేసవిలో తాగునీటి సరఫరా సమస్యను అధిగమించడానికి ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టికరించారు. ఇదిలా ఉండగా గోరంట్ల మేజర్ పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం నీటి సమస్య వివరించారు. పట్టణంలో ప్రజలు పారిశుద్ధ్యంపై అసలు శ్రద్ధ కనబర్చడం లేదని, మురికి కాలువల్లోనే దిండులు, బెడ్లు వేసి ఆటంకంకలిగిస్తున్నారని, సక్రమంగా పన్నులు చెల్లించడం లేదంటూ విశ్లేషించారు. ఈ సందర్భంగా కార్యదర్శిని పలువురు నిలదీశారు. ఎక్కడైన సమస్య ఉంటే ముందస్తుగా సమాచారం ఇస్తే తాము సైతం వస్తామని, సమస్య లేకుండా చేస్తామని చెప్పడం సద్దుమణిగింది. గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం మండల ఇంజనీర్ మోహన్, ఇ.ఒ.ఆర్.డి శివన్నతో పాటు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దిల్లీ లఘు చిత్ర పోటీల్లో 'అనంత' ద్వితీయ బహుమతి..

**-బడి పిలుస్తోంది.. దర్శకుడు తరిమెల రాజు వెల్లడి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ నేషనల్ హ్యూహన్ రైట్స్ కమిషన్ (ఎన్హెచ్ఆర్సీ) దిల్లీ వారు నిర్వహించిన లఘు చిత్ర పోటీల్లో అనంతపురం జిల్లా (ఆంధ్రప్రదేశ్) తరపున చిత్రీకరించిన బడి పిలుస్తోంది.. ఫైట్ ఫర్ రైట్స్ లఘు చిత్రానికి ద్వితీయ బహుమతి సాధించిందని, నగదు బహుమతిగా రూ.1.50 లక్షలు ప్రకటించినట్లు చిత్ర దర్శకుడు తరిమెల రాజు వెల్లడిరచారు. శుక్రవారం నగరంలోని ప్రెస్క్లబ్లో చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. ఢల్లీ లఘు చిత్ర పోటీల్లో ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లాకు చెందిన లఘు చిత్రానికి బహుమతి రావడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. త్వరలో ఢల్లీలో జరగబోయే కార్యక్రమంలో బహుమతిని అందుకుంటున్నట్టు తరిమెల రాజు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రత్యేకంగా నిర్మించిన బడి పిలుస్తోంది - ఫైట్ ఫర్ రైట్స్ లఘు చిత్ర నిర్మాణంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి తరిమెల రాజు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తిదాయక చిత్రాలు నిర్మిస్తామని తరిమెల రాజు తెలిపారు.



అనంతరం దర్శకుడు తరిమెల రాజు, నిర్మాత కేపీ రాజు, డీఓపీ పవన్ లింగాలను యూనిట్ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో సభ్యులు శంకర్రెడ్డి, సాకే సుధాకర్, సుధాకర్ రాజు, సంధ్యారాణి, తెలుగు వెలుగు అధ్యక్షులు టీవీ రెడ్డి, సాలార్ రమేష్, టీసీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాసీం మసీదు ప్రారంభోత్సవం

**- హాజరైన పరిటాల శ్రీరామ్**





**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని యాదవవీధిలో నూతనంగా నిర్మించిన మసీద్-ఏ-ఖాశీం ( ఖాసీం మసీదు) ప్రారంభోత్సవానికి శుక్రవారం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిటాలశ్రీరామ్ కు ముస్లీం సోదరులు ఘనస్వాగతం పలికారు. మౌలానాలు, మతపెద్దల ఆధ్వర్యంలో మానవాళి శాంతి కోసం వారితో కలిసి దువా(ప్రార్ధన) చేశారు. పరిటాలశ్రీరామ్ వెంట ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య,ముస్లిం మైనార్టీనాయకులు నాగూర్ హుస్సేన్, ముస్లీం సోదరులు, టీడీపీ నాయకులు వార్డు ఇన్చార్జ్ చికెన్ రాము, మాల్యవంతం నారాయణస్వామి, వెంకటేశ్, మేధర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకే సైన్స్ ఫేర్..

**.షిరిడి సాయి విద్యానికేతన్ అధినేత సి ముత్యాలప్ప**



**రామగిరి మేజర్ న్యూస్:** పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు, అలాగే చిన్నారులను బావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకే ప్రతి ఏటా సైన్స్ ఫెయిర్ ను ప్రదర్శించడం జరుగుతుంది అని రామగిరి షిరిడి సాయి విద్యానికేతన్ అధినేత సి ముత్యాలప్ప పేర్కొన్నారు. శుక్రవారం నేషనల్ సైన్స్ దినోత్సవం సందర్భంగా శిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులు చేసిన నమూనాలతో వైజ్ఞానిక ప్రదర్శనను ను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు అనేక నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. వాటి యొక్క పనితీరును ,ఉపయోగాలను చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత సి ముత్యాలప్ప మాట్లాడుతూ ముందుగా సైన్సు ఉపాధ్యాయులకు సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి శాస్త్రవేత్తలు చేసిన కృషి గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు స్వాతి, గౌతమి, సుకన్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్యసేవలపై రోగులతో ఆరా..



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రభుత్వాస్పత్రిలో అందుతున్న వైద్యసవలపై స్వయంగా రోగులతో రోగులకు అనంతపురం డీసీహెచ్ ఎసరవి కుమార్ ఆరాతీశారు. శుక్రవారం ధర్మవరం ఏరియా ఆస్ప త్రిని అనంతపురం డీసీహెచ్ఎస్ రవి కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో జరుగుతున్న మరమత్తులను పరిశీలించారు. అనంతరం ప్రతి వార్డును పరిశీలించి రోగులతో వైద్యసేవల గురించి అడిగితెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో ప్రేమగా పలుకరిస్తూ వైద్యసేవలు అందించాలన్నారు. రోజుకు ఏపీ ఎంత ఉందని తదితర విషయాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ మాదవిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మాదవి, డాక్టర్ నజీర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కూడేరు మేజర్ న్యూస్ :-** కూడేరు మండలంలోని మరుట్ల 2 పాఠశాలలో శుక్రవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా సైన్స్ టీచర్ మాట్లాడుతూ, విద్యార్థులను భావితరాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడం కోసమే సైన్స్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాలైన సైన్స్ ప్రాజెక్ట్ ఇచ్చారు, ఇందులో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు,కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్,సైన్స్ టీచర్, ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## వైభవంగా అగ్నిగుండ మహోత్సవం

### –శ్రీ గురు దత్తాత్రేయ గురుకుల ఆశ్రమంలో ఉచిత మజ్జిగ పంపిణీ

అమరాపురం మేజర్ న్యూస్:హల్లికెరే జగన్నాథ్ ప్రసాద్ వారి తల్లిదండ్రుల ఆశీర్వాదంతో ఉచిత మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం.అమరాపురం మండల పరిధిలోగల హేమావతి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ క్షేత్ర ఎంజేరు సిద్ధేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం రోజు వైభవంగా నిర్వహించిన అగ్నిగుండ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా అధిక సంఖ్యలో హెంజేరు సిద్దేశ్వర స్వామి వారి దర్శన భాగ్యం కోసం ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు..రిటైర్డ్ హెడ్మాస్టర్ హల్లికేరె జగన్నాథ్ ప్రసాద్ వారి సతీమణి ఎస్ జి ఉపాధ్యాయురాలు తమిడేపల్లి శోభారాణి ఆధ్వర్యంలో మరియు జగన్నాథ్ ప్రసాద్ వారి తల్లిదండ్రుల ఆశీర్వాదంతో శ్రీ గురు దత్తాత్రేయ గురుకుల ఆశ్రమ పీఠాధిపతులు పూజ శ్రీ గురు సిద్దేశ్వర స్వామీజీ ఆశీస్సులతో ఉచిత మజ్జిగ పంపిణీ మరియు ఉచిత భోజన సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

## అంబేద్కర్ కమ్యూనిటీ భవనంలో అడ్డంగా ఉన్న కరెంటు లైన్లు తొలగించాలని వినతి



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం కాలనీలో సర్వేనెంబర్ 291 నందు ఎస్సీ హాస్టల్ పక్కన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ భవనము నిర్మాణమునకు ఇటీవలే ప్రభుత్వం వారు 50 సెంట్లు స్థలాన్ని కేటాయించాడం జరిగింది ఇటీవలే ఈ ప్రాంతంలో పిచ్చి మొక్కలు తొలగించాము ప్రస్తుతం నీలగిరి చెట్లు పెద్దవిగా ఉన్నాయి ఈ స్థలంలో భవన నిర్మాణమునకు కరెంటు లైన్ లో అడ్డంగా ఉన్నాయని వీటిని తొలగించాలి వేరే చోట ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఏఈ సంజీవరాయప్పకు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రామాంజినప్ప గోవిందప్ప గంగాధర సతీష్ సుధాకర్ గంగాధరప్ప తదితరులు పాల్గొన్నారు.

## జీఎం శేఖర్ దాతృత్వం - బియ్యం బస్తాల విరాళం



చిలమత్తూరు, మేజర్ న్యూస్:బిజెపి శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ తాతృత్వం చాటుకున్నారు. శుక్రవారం ఆయన పెళ్లి రోజును పురస్కరించుకొని కొడికొండ చెక్ పోస్ట్ లోని సమర్ధనం దివ్యాంగుల సంస్థకు బియ్యం బస్తాలను పంపిణి చేశారు. వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను దివ్యం గుల విద్యార్థులు సమక్షంలో జరుపుకున్నారు. దివ్యాంగుల సంస్థ వారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజే సారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు జి ఎం శేఖర్ స్వామి తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అమర దేవేంద్ర, ఆదిమూర్తి, బీజేపీ లేపాక్షి మండల అధ్యక్షులు ఎం నరసింహ మూర్తి, ఎస్ సి మోర్చ రాష్ట్ర నాయకురాలు స్వాతి, బీజేపీ నాయకులు మూర్తి, రాజు, గోపాల్, శ్రీనివాసులు, సాయి కుమార్ , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి శిల్పారామం సందర్శించిన సీఈవో స్వామి నాయుడు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి శిల్పారామాన్ని సీఈఓ స్వామి నాయుడు శుక్రవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా శిల్పారామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏ.ఒ కు ఆయన పలు సూచనలు చేశారు. ఫుడ్ కోర్ట్ మధ్యలో పచ్చిక బయలు, ఇక్కడ ఉన్నటువంటి స్టాల్స్ ని రూప రేఖలు మార్చి హ్యాండీక్యాప్స్ మ్యూజియం ఏర్పాటు చేయాలన్నారు. పూల కుండీలు ఏర్పాటు చేసి చెట్లకు పెయింట్స్ లైటింగ్ మరియు ఇతర ఇతర అభివృద్ధి పనులు చేయాలని ఏవో ను ఆదేశించారు. శ్రీ సత్య సాయి బాబా వారి 100వ పుట్టినరోజు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఫోటో షూట్ నిర్వహణకు శిల్పారామం లో అక్కడక్కడ కొన్ని స్టాల్స్ ఏర్పాటు చేయమని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో హెంజేరు సిద్దేశ్వర స్వామి అగ్నిగుండ కార్యక్రమం

### - పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న

అమరాపురం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని హేమావతి గ్రామంలో ని ప్రసిద్ధి చెందిన శ్రీ ఎంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో హోమగుండ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమా నికి మాజీ ఎమ్మెల్యే ఈరన్న కుటుంబ సమేతంగా హాజరైనారు. తొలుతగా ఆయనకు ఆలయ అధికారులు పూలమాలవేసి సన్మానిం చారు. అనంతరం స్వామివారికి ఆయన ఆలయ అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం నియోజకవర్గంలోని రైతుల పంటలకు ఎటువంటి రోగాలు రాకుండా పంట బాగా పండి ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా చూడాలని సిద్దేశ్వర స్వామిని ఆయన కుటుం బ సమేతంగా వారు తెచ్చిన వేరుశనగ, పలు రకాల కాయలను



అగ్నిగుండంలో వేసి వారు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న, కుటుంబ సభ్యులు, సీనియర్ తెదేపా నాయకులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష సామాగ్రి పంపిణీ

రాయదుర్గం, మేజర్ న్యూస్: మార్చినెలలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా స్థానిక అభ్యుదయ మోడల్ మున్సిపల్ ఉన్నతపాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 50 మంది పదవ తరగతి విద్యార్థులకు ఇంచార్జి హెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో జనసేన పార్టీ పట్టణ వైస్ ప్రెసిడెంట్ రాచేపల్లి తాడాల సతీష్ శుక్రవారం పరీక్షా సామగ్రి (ఎక్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, ఎరేజర్) ని పంపిణీ చేశారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని పేద విద్యార్థులకు తన వంతుగా సహకారం అందిస్తున్నట్లు సతీష్ తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆదర్శంగా తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థుల సమక్షంలో ఆయన కేక్ కట్చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు కూడా పాల్గొని విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



చేసిన సతీష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాచేపల్లి శివ, రాచేపల్లి శంకర్, అర్జున్, చంద్ర, కాపు నాడు రాయదుర్గం అధ్యక్షులు అభిరాం, కోదండ, జనార్ధన, కేశవ, మేస్త్రి, శిద్ద, నాగార్జున, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మడకశిరలో నూతన జనసేన పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణంలో పెనుగొండ రోడ్డు నందు జనసేన నూతన పార్టీ కార్యాలయం జన సైనికుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగినది ఈ సందర్భంగా జనసేన నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో పార్టీ బలోపేతానికి పార్టీ ప్రతిష్ట కోసం రాబోవు కాలంలో మరింత సహాయ సహకారాలు అందిస్తు జనసేన పార్టీ తరఫున ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటూ ఎప్పుడు అందుబాటులో ఉంటూ అహర్నిశలు పార్టీ కోసం పాటు పడటమే ధ్యేయంగా నడుచుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రంగస్వామి, వెంకటేష్ గుప్తా,మంజు, నాగరాజు,సురేంద్ర,మహేష్, మరియు నియోజకవర్గంలోని జనసేన కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రీ సర్వేలు పరిశీలించిన డిప్యూటీ తహసిల్దార్

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని గూనిపల్లి గ్రామంలో జరుగుతున్న రీ –సర్వే కార్యక్రమంను డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండలం పరిధిలోని రైతులందరూ ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలెనని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ లక్ష్మి నారాయణ, జగదీశ్ ధనుంజయ, సుధాకర్, నారాయణ, గుణశేఖర్, మహేంద్ర గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.



## సివిల్ రైట్స్ డే



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని న్యూ ఇందిరమ్మ (యస్. సి ) కాలనీ ఆర్.డి.టి స్కూల్ నందు శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్ కె. నరసింహులు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం వికలాంగుల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు మాట్లాడుతూ యస్. సి /యస్. టి అట్రాసిటి యాక్ట్, సివిల్ రైట్స్ డే, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, డ యల్ 100, 108,104, అంటరానితనం, బాండెడ్ లేబర్, ప్రభుత్వ పథకాలు గురించి వివరించడమైనది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఈ. యస్. ఐ నారాయణ,వి. ఆర్ ఓ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సాధిక్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## జాతీయ విజ్ఞాన దినోత్సవం



హిందూపురం మేజర్ న్యూస్ :–జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా డి వి డి బి ఎస్ చిన్మయ విద్యాలయ విద్యార్థుల శాస్త్రీయ ప్రతిబా ప్రదర్శ నను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విద్యాలయ మేనేజ్మెంట్ విద్యాలయ సిబ్బంది ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ శాస్త్రీయ భావనలు , వినియోగాలను ప్రతిబింబించే వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. పిల్లలు ప్రదర్శిం చిన సృజనాత్మకత, జ్ఞానం ఉత్సాహాన్ని అతిథులు ప్రశంసించారు. విద్యార్థుల విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి, కొత్త ఆలోచన లను అన్వేషించే తపన ఈ ప్రదర్శనలో స్పష్టంగా కనిపించింది. ఈ ఉత్సవం యువ మనస్సు లకు శాస్త్రీయ విజ్ఞానాన్ని అభ్యసించడానికి, ఆవిష్కరణల ద్వారా సమాజానికి సహకరించడానికి ప్రేరణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి విద్యాలయ కరస్పాండెంట్ డి ఎల్ భీమరాజు , ట్రెజరర్ పి .రఘునందన్ గుప్తా, విద్యాలయ ప్రిన్సిపాల్ కె.సరళ , వైస్ ప్రిన్సిపాల్ మహేష్ బాబు , ఆఫీస్ ఇన్చార్జి , చిన్మయ విద్యాలయ బృందం, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ల రికవరీలో 11 వేల మైలురాయి దాటిన అనంత పోలీసులు...

- 1183 ఫోన్లతో కలిపి ఇప్పటి వరకు జిల్లా పోలీసుశాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 11,378... వీటన్నింటి విలువ సుమారు రూ 21.08 కోట్లు
- జిల్లా ఎస్పీ పి.జగదీష్ మార్క్ ... సెల్ ఫోన్ల రికవరీలో దేశంలోనే అనంత పోలీసుల అగ్రస్థానం
- పోలీస్ పరేడ్ మైదానంలో రికవరీ మొబైల్ ఫోన్ల మేళాలో రూ.2.95 కోట్ల విలువ చేసే 1183 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఎస్పీ







అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ శుక్రవారం రూ. 2.95 కోట్లు విలువ చేసే 1183 సెల్ ఫోన్లను బాధిత ప్రజలకు అందజేశారు. జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడని జిల్లా పోలీసులు. ఇప్పటి వరకు అందజేసిన మొత్తం 11,378 మొబైల్ ఫోన్లలో అనంతపురం జిల్లావాసులకు-7512, శ్రీ సత్య సాయి -1120, కర్నూలు-614, కడప-412, చిత్తూరు-97, గుంటూరు-87, తిరుపతి-55, నెల్లూరు-53, తూర్పు గోదావరి-38, ప్రకాశం-36, కృష్ణ-35, పశ్చిమ గోదావరి-33, విజయవాడ-28, విజయనగరం-21, కాకినాడ-18, శ్రీకాకుళం-16, ఏలూరు-12, ఒంగోలు-09, విశాఖపట్నం-07... కర్నాటక -427, తెలంగాణ-389, కేరళ-93, తమిళనాడు-73, మహారాష్ట్ర-60, పశ్చిమ బెంగాల్ - 39, ఉత్తరప్రదేశ్ - 19, బీహార్-15, అస్సాం-13, రాజస్థాన్-11, ఒడిస్సా-09, గుజరాత్-08, మధ్యప్రదేశ్-05, హర్యాన-03, జమ్ము కాశ్మీర్-03, ఛత్తీస్ ఘడ్-02, జార్కండ్-02, డెహ్రాడూన్-01, డిల్లీ-01, పంజాబ్ -01... 26-06-2022 వ తేదీన జిల్లా పోలీసుశాఖ చాట్ బాట్ సేవలు ప్రారంభించి చోరీకి గురైనా లేదా మిస్సయిన మొబైల్ ఫోన్ల జాడ కనుక్కొని రికవరీ చేసి ప్రజలకు అందజేయడం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు రికవరీ చేసి అందజేసిన 11,378 ఫోన్లలో దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలలోని బాధితులకు ముట్టజెప్పిన ఫోన్లు 1174... మన రాష్ట్రంలోని అనంతపురం జిల్లా వాసులకు 7,512 ... మిగితా 19 జిల్లాల బాధితులకు అందజేసినవి 2,692 ... రికవరీ చేసి అందజేసిన మొబైల్ ఫోన్లు ధర రూ. 499 నుండీ రూ 1,41,000/- వరకు ఉన్నాయి. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచన చేశారు. అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనండి అని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు... అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి దూరంగా ఉండాలన్నారు.

# ప్రజల ఆకాంక్షకు తగిన విధంగా బడ్జెట్ ఉంది..

- వ్యవసాయానికి, బీసీలకు పెద్ద పీట వేయడం హర్షనీయం.. - రాష్ట్ర బడ్జెట్‌పై ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన..



**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతూ ప్రజలు కోరుకున్న అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని రూపొందించిన బడ్జెట్ గా ఆమె అభివర్ణించారు. ప్రతిపక్షాలు నిన్నటి వరకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఎక్కడా అంటూ ప్రశ్నించారని.. వారి నోళ్లు మూయించే విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించారన్నారు. రాష్ట్రంలో కీలకంగా ఉన్న వ్యవసాయానికి పెద్ద పీట వేయడం హర్షణీయమన్నారు. రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టడం.. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13, 487 కోట్లు కేటాయించడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. బీసీ సంక్షేమా నికి రూ.47,456 కోట్లు, ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు కేటాయించడం శుభపరిణామమన్నారు. చేతివృత్తుల వారికి అండగా నిలిచే ఆదరణ పథకాన్ని నిలిపివేసి బీసీలను అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు మళ్ళీ ఆదరణ పథకానికి బడ్జెట్ కేటాయించి, పథకాన్ని పునఃప్రా రంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. పోలవరం, అమరావతి వంటి అభివృద్ధి కార్యక్రమాలకు, గృహ నిర్మాణం, రోడ్ల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయింపులు చేస్తూనే.. పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు చేశారన్నారు. హంద్రీ-నీవాకు 3వేల 2వందల కోట్ల రూపాయలు కేటాయించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే పేరూరు జలాశయానికి నీరందించే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు కూడా ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని పరిటాల సునీత స్పష్టం చేశారు..

## ప్రజల్ని మధ్యలోనే డ్రాప్ అవుట్ చేసే పార్టీ వైసీపీనే ప్రజలకు అండగా ఉండేది కూటమి ప్రభుత్వమే

- రాష్ట్ర బడ్జెట్ పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పందన
- పట్టణాభివృద్ధికి ప్రాధాన్యమివ్వడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజల్ని మధ్యలోనే డ్రాప్ అవుట్ చేసి తమ స్వార్థం చూసుకునే పార్టీ వైసీపీ మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 3లక్షల 22 వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ ఈ బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల హామీలు అమలు దిశగా ఈ బడ్జెట్ ఉందన్నారు. ఇన్ని రోజులు సూపర్ సిక్స్ ఎక్కడ అని విమర్శలు చేసిన వైసీపీ నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమిస్తూనే..పరిశ్రమలు ఇతర వాటికి బడ్జెట్లో నిధులు కేటాయించారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గత ఐదేళ్లలో ఆర్థిక వ్యవస్థ రాష్ట్రంలో చిన్న భిన్నమైందని.. దీనిని సరిచేస్తూ రాష్ట్రాన్ని పునర్మించేలా బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పేద మధ్యతరగతి వర్గాల ఆకాంక్షకు అనుగుణంగా నిధుల కేటాయింపులు జరిగాయన్నారు. బీసీ సంక్షేమానికి ఏకంగా 47 వేల కోట్ల 456 కోట్లు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి బీసీల పక్షపాతిగా ఉందని అందుకనుగుణంగానే బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయని అన్నారు. పట్టణాభివృద్ధికి 13వేల 862 కోట్లు కేటాయించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. టిడ్కో ఇళ్లకు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని..అసలైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సర్ సి వి రామన్ జన్మదినోత్సవాన్ని జాతీయ సైన్సు దినోత్సవంగా జరుపుకోవడం భారతదేశం గర్వించదగ్గ విషయమని అన్నారు. అంతేకాకుండా రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ కు గుర్తింపుగా అతని జన్మ దినోత్సవాన్ని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఎక్స్పో కు సంబంధించి ప్రాజెక్టులు తయారు చేసినటువంటి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. శ్రీనివాస రామానుజన్ లాంటి సైంటిస్టులను ఆదర్శంగా తీసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షిస్తూ, సైన్స్ దినోత్సవం లో పాల్గొంటున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, కోఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, డీన్లు రిషిబాల, ముత్యాలన్న, ఏవో రామకృష్ణ, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## పర్యావరణం బాగుంటేనే మనుషుల మనుగడ ఉంటుంది

- మున్సిపల్ చైర్మన్, డీఎస్పీ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా బాలయ్య బాబు పుట్టినరోజు సందర్భానికి 65 వేల మొక్కలు నాటాలని దృఢ సంకల్పంతో పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి ఇప్పటికే జిల్లాలలో పలు ప్రాంతాల్లో చేరి 55 వేల మొక్కలు నాటి పిల్లలకు సంరక్షణ బాధ్యతలు ఇవ్వడం జరిగింది. బాలయ్య బాబుకి జూన్ నెలలో ఆ చెట్లను అంకితం చేసేటట్లు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారని తెలియజేశారు. భాస్కర్ రెడ్డి 15వ వార్డ్ ఇంచార్జ్ మెంబర్స్ మరియు స్థానికులు పెద్ద సంఖ్య మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కు ఘన స్వాగతం పలికారు. తదనంతరం స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపల్ మాధవి మరియు స్కూల్ స్టాప్ అందరూ రమేష్ కి హృదయపూర్వకంగా పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. తదనంతరం స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని తన చేతుల మీదుగా భాస్కర్ రెడ్డి, డి రమేష్, డి.ఎస్.పి మహేష్, ఎంఈఓ గంగప్ప, హరిలాల్ నాయక్ మరియు రంజిత్ పాల్గొన్నారు. హిందూపురం డిఎస్పి మొక్కలు నాటి పిల్లలను ఉద్దేశించి పర్యావరణం బాగుంటేనే మనుషుల మనగడ ఉంటుందని పిల్లలకు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితర ప్రజలు పాల్గొన్నారు.



# అద్భుతమైన బడ్జెట్ ఇది..

**-బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు వ్యవసాయం, విద్య ,వైద్యంకు పెద్ద పీట**
**- శ్రీ సత్య సాయి బీజేపీ జిల్లా అధ్యక్షులు జియం శేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ చాలా బాగుందని, పేద మధ్య తరగతి వారికి అలాగే విద్యార్థులకు, రైతులకు ఈ బడ్జెట్ లో పెద్ద పీట వేశారనీ శ్రీ సత్య సాయి బీజేపీ జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను శాసనసభలో రూ.3,22,359 కోట్లతో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం అంచనా రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ.33,185 కోట్లు, ద్రవ్యలోటు రూ.79,926 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, అల్పసంఖ్యాక వర్గాల కోసం రూ.5,434 కోట్లు, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం రూ.4,332 కోట్లు, నవ్యాంధ్ర నిర్మాత ( నారా చంద్ర బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు బీజేపీ నేతృత్వంలో ఒక నవ శకానికి నాంది పాలక బోతోంది. అభివృద్ధి ధ్యేయంగా ఈ డబల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. గడచిన 5 ఏళ్ల పాలనలో రాష్ట్ర%శీ% అభివృద్ధి లో 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది. ఆ లోటును భర్తీ చేసి రాబోయే 4 ఏళ్లలో ఆర్థికంగా కూడా రాష్ట్ర%శీ% దేశం లోని మిగతా అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో సమానంగా ఉంటుందని అభిప్రాయ పడుతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రి, విద్యా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, ఆర్థిక శాఖ మంత్రికి ఈ సందర్భంగా సత్య సాయి జిల్లా బీజేపీ తరపున, ప్రజల తరపున మా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# ఘనంగా సాధన హై స్కూల్లో సైన్స్ డే ఉత్సవాలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని సాధన ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు సైన్స్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిధిగా శంకర్ నాయుడు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాలైన విజ్ఞానశాస్త్ర నమూనాలను చూసి విజ్ఞాన శాస్త్రంపై విద్యార్థులకు గల అవగాహన, ఆలోచనా విధానాలను చూచి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శంకర్ నాయుడు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థి దశలోనే విజ్ఞాన శాస్త్రం పై సాధన స్కూల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపడం శుభ పరిణామం అని, సాధన ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ భవిష్యత్తులో మరిన్ని వివిధ రకాల విజ్ఞాన కార్యక్రమాలు చేపట్టాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సీతాపతి రావు, అధ్యాపక బృందం భువనేశ్వరి దేవి, వాసవి, కుళ్లాయమ్మ, సాజిదా, మంజులదేవి, శైలజ, లక్ష్మినారాయణ, సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

# పరీక్షల కేంద్రాల్లో విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుండి ఇంటర్ ప్రథమ ద్వితీయ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయి. అందులో భాగంగానే ధర్మవరం పట్టణంలో పరీక్షలు రాసే ఇంటర్ విద్యార్థులకు పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆర్డిఓ మహేష్ కు వినతిపత్రం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానంగా వేసవికాలం ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాట్లు చేయాలని, వైకల్యంతో ఉన్న విద్యార్థులకు పరీక్ష రాసే తోడ్పాటును ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని తదితర సౌకర్యాలు విద్యార్థులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు అనిల్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు శ్రీనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు అమన్, నాయకులు సిద్ధిక్ పాల్గొన్నారు.

## రమజాన్ సెహరీ, ఇఫ్తార్ సమయం తెలిపే చార్ట్ ఆవిష్కరణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కోటలో ఉన్నటువంటి మద్రస-ఏ-కాషిఫుల్ ఉలూమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గ గ్రామాల ప్రజల కోసం 2025 రమజాన్ సెహరీ, ఇఫ్తార్ సమయాన్ని తెలిపే చార్ట్ ను పట్టణ ముస్లిం ప్రముఖులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణ ముస్లిం ప్రముఖులు మదీనా మజీద్ ముత్తువల్లి జనాబ్ నాగూర్ హుస్సేన్, జనాబ్ అబ్దుల్ రవూఫ్ ముత్తువల్లి మస్జిద్- ఏ-ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ మారుతి నగర్, జనాబ్ ముఖ్తార్ మాజీ జనరల్ సెక్రెటరీ మస్జిద్-ఏ- ఖాదిరియ దర్గా నగర్ మరియు ఇమామ్ సాహబ్ మస్జిద్-ఏ-ఖాదిరియ, చేతులు మీదుగా మద్రస-ఏ-కాషిఫుల్ ఉలూమ్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఉమర్ ఫారూఖ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాహ్ యొక్క దయా వల్ల అందరూ కలిసి మెలిసి సుఖ సంతోషాలతో రమజాన్ నెల గడపాలని అల్లాహ్ నీ ప్రార్థిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీల సమస్యలు పరిష్కరించాలని మోకాళ్లపై నిరసన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల కేంద్రంలో సివిల్ సప్లయిస్ గౌడ వద్ద హమాలీల సమస్యలు పరిష్కరించాలని మోకాళ్లపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. పెరిగిన కూలి రేట్లు, 14 నెలల ఎరియర్స్ చెల్లింపుకు వెంటనే జీఓలు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, ప్రదర్శనలు, మార్చి 7 విజయవాడ ఎండి ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో సివిల్ సప్లై హ మాలీలు మోకాళ్ళపై నిరసన వ్యక్తం చెస్తూ సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ గత నవంబర్ 20వ తేదీ కూలి రేట్లు క్వింటాల్ కి రూ.25ల నుండి రూ.28లకు పెంచేందుకు ప్రభుత్వానికి హమాలీ కార్మిక సంఘాల మధ్య ఒప్పందం జరిగింది. కానీ నేటికీ జీఓ జారీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సివిల్ సప్లైస్ హమాలీలకు కూలి రేట్లు జీఓ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన కూలి రేట్లు 2024 జనవరి నుండి 14 నెలల ఎరియర్స్ చెల్లింపుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు. ఈఎస్ఐ అమలుకు ఆటంకం గా వున్న కోర్టు కేసులను ప్రభుత్వం ఉపసంహరించాలని వారు ప్రభుత్వానికి సూచించారు. కూల్ రేట్లు రూ.25ల నుంచి రూ.28 లకు పెంచిన జీవో తో పాటు ఏరియర్స్ చెల్లింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దసరా బోనస్, స్వీట్, యూనిఫాం, టిచ్చింగ్ ఛార్జీ, స్వీపర్ వేతనాల పెంపుకు సంబంధించిన సమస్యల్ని హమాలీ సంఘాల నాయకులతో తక్షణమే చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు గంగాధర్, బాబావలి, అశోక్ రెడ్డి, నరసింహులు, కోగురుబాబు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి, బీసీలకు పెద్ద పీట వేయడం హర్షనీయం

**- బీసీ సెల్ కార్యదర్శి చిత్తరంజన్**



**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉందని రాప్తాడు బీసీ సెల్ కార్యదర్శి చిత్తరంజన్ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతూ ప్రజలు కోరుకున్న అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని రూపొందించిన బడ్జెట్ గా అభివర్ణించారు. రాష్ట్రంలో కీలకంగా ఉన్న వ్యవసాయానికి పెద్ద పీట వేయడం హర్షణీయమన్నారు. . గత ఐదేళు ్లగా బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని.. అసలు రుణాలు ఎలా ఉన్నాయో కూడా బీసీలు చూడలేదన్నారు. చేతివృత్తుల వారికి అండగా నిలిచే ఆదరణ పథకాన్ని నిలిపివేసి బీసీలను అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు మళ్ళీ ఆదరణ పథకానికి బడ్జెట్ కేటాయించి, పథకాన్ని పునఃప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. .. పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు చేశారన్నారు. త్వరలోనే పేరూరు జలాశయానికి నీరందించే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తున్న మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా రాప్తాడు నియోజకవర్గం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే పథకాల అమలకు కృషి చేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు చిత్తరంజన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య పూజలు

**-మాఘమాసం ముగింపు సందర్భంగా భైరవునికి అభిషేకాలు**
**-పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు.. ఘనంగా కూష్మాండ దీపోత్సవం**





**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న కాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య, కంకణదారణ, మాఘమాస ముగింపు పూజలు ఘనంగా జరిగాయి. శివరాత్రి తరువాత అమావాస్య రావడం, మాఘమాసం ముగింపు నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. పట్టణంతో పాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి.. దీపోత్సవంలో పాల్గొన్నారు. పూజల అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం చేపట్టారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.

**-సీపీఐ నియోకవర్గ కార్యదర్శి మధు**



ధర్మవరం మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలోరెండు సెంట్లు స్థల ఇచ్చి అలాగే ఇళ్లు నిర్మిచుఉఏకోవడానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తామని కూటమి ప్రభుత్వం హామీఇచ్చిందన్నారు. అలు తే ఆ హామినిరెవేర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఇచ్చినహామీ మేరకు నివాసస్థలాలు, నిర్మించుకోవడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. అనంతరం వివిద డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ నటరాజ్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు పోలా లక్ష్మీనారాయణ, ప్రధానకార్యదర్శి బుడగ వెంకటనారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకలరాజ, సీపీఐనాయకులు శ్రీనివాసులు, రంగయ్య, ఆది, శ్రీధర్, ఈశ్వరయ్య, కొండ, ముత్యం, రవీంద్ర, మహిళా సమాఖ్య నాయకురాళ్లు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ, పాల్గొన్నారు.

### పదవీ విరమణ

# ఆత్మీయ సన్మాన సభ..



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని ఇప్పేరు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడైన బాల రామాంజి నేయులు పదవీ విరమణ సన్మాన సభను శుక్రవారం ఇప్పేరు పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతున్నూ కూడేరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980లో పదవ తరగతి చదువుకొని, ఇదే మండలంలో ప్రధానోపాధ్యాయుడిగా రిటైర్డ్ అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, 41 సవంత్సరాల విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి ఇప్పేరు పాఠశాలలో పదవీ విరమణ చెయ్యడం చాలా సంతోషంగా ఉందని భవద్వేగానికి లోనై మాట్లాడాడు . ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, శేష జీవితం ఆనందంగా గడపాలని తోటి ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో 1980 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు చాలామంది మిత్రులు పాల్గొన్నారు. ఉద్యోగులు పనిచేస్తున్న సమయంలో అందిన సేవలే గుర్తింపునిస్తాయని వారి స్నేహితులు తెలిపారు . ఈ సందర్భంగా వారంతా ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి, దుస్సాలువాలతో సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్, పాఠశాల చైర్మన్, ఇప్పేరు ఎంపిటిసి రమేష్మాజీజీఎంపీపీ బ్రహ్మయ్య, మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, రాంభూపాల్ రెడ్డి, కూడేరు మండల యుటిఎఫ్ అధ్యక్షులు సిద్దన్న, చంద్రమోహన్, బాల రామాంజనేయులు బంధువులు మిత్రబృందం, ఇప్పేరు గ్రామంలోని ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# హామీల అమలుకు మార్గ నిర్దేశం చేసేలా బడ్జెట్

**- గుంతకల్లు జనసేత వాసగిరి మణికంఠ**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై గుంతకల్లు నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయబాధ్యుడు వాసగిరి మణికంఠ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంది. అందుకు అనుగుణంగా కేటాయింపులు ఉన్నాయి. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేసింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టింది. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయతీరాజ్ శాఖకు పెద్ద ఎత్తున నిధులను, అన్నదాత సుఖీభవ, పేదలకు ఆరోగ్య బీమా, పింఛన్ల పెంపుదల, దీపం 2 పథకాలకు నిధుల కేటాయింపుతో పాటు మిగిలిన సూపర్ సిక్స్ పథకాల హామీలను తప్పకుండా నెరవేరుస్తామని బడ్జెట్ కేటాయింపుల ద్వారా నిరూకున్నామన్నారు. 'తల్లికి వందనం' పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను కేటాయించారు, అన్నదాతలకు భరోసానిచ్చేలా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ఏపీ బడ్జెట్

# కేటాయింపులపై హర్షం

**రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి మధుకర్జిని కలిసిన...**

**అనంతపురంజిల్లాబిజెపిఅధ్యక్షులు కొనకొండ్ల రాజేష్...**




**కూడేరు మేజర్ న్యూస్ :-** భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ విజయవాడలోని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం నందు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్ జీని ప్రత్యేకంగా కలిసినట్లు అయినా విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం బిజెపి జిల్లా అధ్యక్షునిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విజయవాడ నందు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన అన్నారు, అలాగే రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల గురించి ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక శాఖ, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్రఏపి బడ్జెట్కేటాయింపుమొత్తం రూ.3.22 లక్షల కోట్లతో ఏపీ బడ్జెట్ను రూపొందించినట్లు ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ హర్షం వ్యక్తం చేశారు, ఇందులో వ్యవసాయానికి రూ.48,340 కోట్లు, వయబులిటీ గ్యాఫ్ ఫండ్ రూ.2 వేల కోట్లు కేటాయించినట్లు అలాగే ఎస్సీల గృహ నిర్మాణానికి రూ.50 వేలు, ఎస్టీల గృహ నిర్మాణానికి రూ.70 వేలు ఇవ్వాలని నిర్ణయించడంపై పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు, మరోవైపు ఎన్టీఆర్ వైద్య భరోసాకు రూ.31,613 కోట్లు పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు,వైద్యారోగ్య శాఖకు రూ.19,260 కోట్ల,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.18,848 కోట్లు,జలవనరుల అభివృద్ధికి రూ.18,020 కోట్లు,మున్సిపల్ అండ్ పట్టణాభివృద్ధికి రూ.13,862 కోట్లు,విద్యుత్ శాఖకు రూ.13,600కోట్లువ్యవసాయానికి రూ.11,636 కోట్లుసాంఘిక సంక్షేమానికి రూ.10,909 కోట్లుఆర్థికంగా వెనుకబడిన తరగతులకు రూ.10,619 కోట్లు,ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్షిప్ లో,బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు,ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు,ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు,మహిళా శిశు సంక్షేమం, వృద్ధులు, దివ్యాంగుల కోసం రూ.4,332 కోట్లు,వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమానికి రూ.19,264 కోట్లు, ఇవేగాక ఎన్నో సంక్షేమ అభివృద్ధి కొరకుప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించినట్లు ఆయన అభివర్ణించారు, ఈ కార్యక్రమంలో కూడేరు మండల అధ్యక్షుడు నాగరాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయక్ తదితరులు విజయవాడ బిజెపి పార్టీ కార్యాలయంలో కలిశారు.

# నేడు పింఛన్‌ల పంపిణీ

పరిగి మేజర్ న్యూస్: ఎన్టీఆర్ భరోసా పథకం కింద మార్చి 1న సామాజిక పింఛన్లను మండలవ్యాప్తంగా శనివారం పంపిణీ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సచివాలయ సిబ్బంది ఉదయం 7గంటలకే ప్రారంభించనున్నారు. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఇళ్ల వద్దకు వెల్లి పెన్షన్ అందిస్తారు అని ఎంపీడీవో కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## కూటమి పద్దు.. జనరంజక పద్దు

**నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం**

**టిడిపి నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆనంద్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం 2025-2026 వార్షిక బడ్జెట్లో నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందని టిడిపి నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆత్మకూరు ఆనంద్ అన్నారు. గతంలో ఉన్న ఆదరణ పథకాని పునః ప్రారంభిస్తూ ఆదరణ పథకానికి 1000 కోట్లు, అదేవిధంగా గతంలో నాయి బ్రాహ్మణ సెల్యూట్ షాపులకు ఉచిత విద్యుత్తు150 యూనిట్లు ఉండగా ప్రస్తుతం దాని 200 యూనిట్లు పెంచడం జరిగిందని, నాయీ బ్రాహ్మణ సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ పథకాన్నికి 450 కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగింది. ఈరోజు నాయి బ్రాహ్మణ అభివృద్ధికి కృషి చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం, చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి రాష్ట్ర నాయీ బ్రాహ్మణుల తరుపున ఆత్మకూరు ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు.

### భూకబ్జాదారుల నుండి

## ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భూకబ్జాదారుల చేతుల్లో అన్యాక్రాంతానికి గురవుతున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుల చెరువు మల్లి ,ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న పెద్దన్న ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డీవో కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు గురవుతూ అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని సర్వే నెంబర్ 51/ 5 లో గల 3.96 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్... ఆదేశాల మేరకు... స్థానిక తహసీల్దార్ పుణ్యవతి కబ్జా దారులకు నోటీసులు అందజేసి, రికార్డులు పరిశీలించి, పలు విచారణ ల తర్వాత... పై భూమి ప్రభుత్వానికి సంభందించినదిగా... నిర్ధారణ చేసి.... ఆ భూమి యందు తమ సిబ్బంది తో...మంగళవారం హేచ్చరిక బోర్డు నాటడం జరిగింది. అయితే బోర్డు నాటిన గంటల వ్యవధిలోనే కబ్జా దారులు బోర్డును తొలగించారని వెంటనే వారి పైన క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమి స్వాధీనం పరుచుకొని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నంపల్లి ఓబులేసు, రామకృష్ణ,మందల పక్కిరప్ప, ఓబుల్ రాజు,మురళి, భాగ్యమ్మ,జానకి తదితరులు పాల్గొన్నారు.

### నాయి బ్రాహ్మణుల అభివృద్ధి

## కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం..

**.డైరెక్టర్లు ఆదినారాయణ,కొండన్న**



**శింగనమల,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం 2025-2026 వార్షిక బడ్జెట్లో నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించారని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు యం.ఆదినారాయణ,కె.కొండన్నలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆదరణ పథకాని పునః ప్రారంభించడంతో పాటు ఆదరణ పథకానికి 1000 కోట్లు మంజూరు చేయడం సంతోషకరమని తెలియజేశారు. నాయి బ్రాహ్మణ సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్తు150 యూనిట్లు ఉండగా ప్రస్తుతం దాని 200 యూనిట్లు పెంచడం జరిగింది. నాయి బ్రాహ్మణ సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ పథకాన్నికి 450 కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు. నాయి బ్రాహ్మణ అభివృద్ధికి కృషి చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీలకు రాష్ట్ర నాయి బ్రాహ్మణుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు వెంకటప్ప,తాడిమర్రి సురేంద్ర, దాము,ముని,రామచంద్ర,ఆనంద్, నారాయణస్వామి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపల్లి ఎస్సీ కాలనీలో సివిల్ రైడ్స్ డే



**కదిరి రూరల్, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని బూరుగుపల్లి ఎస్సీ కాలనీ ఆర్ డి టి కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం ఎంపీడీవో పోలప్ప, తాసిల్దార్ మురళీకృష్ణ లు సివిల్ రైట్స్ డే నిర్వహించారు. కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి ఏమైనా ఇబ్బందులు అంటే తమ దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు సూచించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హారున్, ఏఈ గుప్తా, హౌసింగ్ ఏఈ శివ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా తట్రకల్ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి రథోత్సవం

### కమనీయం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం తట్రకల్ గ్రామంలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో మూడో రోజు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు జంగమ రాఘవేంద్ర స్వామి, మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం వేకువ జామునే వీరభద్ర స్వామి మూలమూర్తికి విశేష పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. స్వామివారికి రుద్రాభిషేకం, ఆకు పూజ, అష్టోత్తర శతనామావళి పూజలు, భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పేటలో జయశ్రీ, శశిధర్ దంపతుల చేతుల మీదుగా మధ్యాహ్నం అభిజిత్ లగ్నం నందు భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకగా, నేత్రానంద భరితంగా నిర్వహించారు. సాయంత్రం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఉత్సవమూర్తులను పలు సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి, డప్పు వాయిద్యాల మధ్య సతీ సమేత స్వామి వారిని ఊరేగింపుగా తీసుకెళ్లి రథంపై కొలువు దీర్చి ప్రత్యేక పూజలు జరిపారు. తదుపరి బలిహరణం పూజలు ఆచరించి, నిర్దేశిత సమయానికి భక్తులు ఓం నమో వీరభద్రాయ నమః అన్న నామస్మరణతో స్వామివారి బ్రహ్మ రథాన్ని ఎదురు బసవన్న గుడి వరకు లాగి తిరిగి యధా స్థానానికి చేర్చారు. స్వామి దర్శనార్థం చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి రథం పై అరటి పళ్ళు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా వజ్రకరూర్ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పెనుగొండ మహాబలేశ్వర్, గ్రామ సర్పంచ్ మూరిని ధనలక్ష్మి, శివలింగ, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.







## బాల్య వివాహ నిషేధ చట్టంపై గ్రామస్తులకు అవగాహన

### వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామస్తులు బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, నిర్దేశిత వయస్సు యువకునికి 21, యువతికి 18 ఏళ్ల వయస్సు ఉంటేనే వారికి పెళ్లి ళ్లు చేయాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రాకెట్ల తండాలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు బాల బాలికల వివాహ వయస్సు, వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నిర్దేశిత వయస్సు దాటిన తర్వాతే పెళ్లిళ్లు చేయాలన్న విషయాన్ని గుర్తించుకోవాలని తెలిపారు. కొంతమంది అవగాహన రాహిత్యంతో చిన్న వయసులోనే పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్నారని, దీనివల్ల అనేక సమస్యలు ఎదురవుతాయని గుర్తు చేశారు. ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ఎండి షఫీ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన ఆడపిల్లల్లో టీనేజ్ ప్రెగ్నెన్సీ సమస్యలు ఉత్పన్నమై అనేక శారీరక, మానసిక సమస్యలు ఎదురయితావని చెప్పారు. దీంతో బరువు తక్కువ పిల్లలు పుట్టడం, మృత శిశువులు జన్మించడం లాంటి సమస్యలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. అనంతరం వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు పట్ల దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం పద్మా వతి, కుమారి భాయి, హెల్త్ అసిస్టెంట్ ముకుందర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెలుగుప్ప ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సైన్స్ ఎగ్జిబిషన్ శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి హరికృష్ణ పాల్గొనగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ఎంఈఓ హరికృష్ణ ఇద్దరు కలిసి రిబ్బన్ కటింగ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, ఉమా శంకర్, రామ్మూర్తి వీరి ప్రత్యేకమైనటువంటి సూచనలతో విద్యార్థులు చాలా చక్కగా వారు స్వతహాగా తయారు చేసినటువంటి సైన్స్ పరికరాలను ఎగ్జిబిషన్ లో ప్రదర్శించడం జరిగింది. అలాగే సాహిత్య పరంగా తెలుగు, హిందీ, ఇంగ్లీషు, లెక్కలు, సాంఘిక సాంఘిక శాస్త్రం సబ్జెక్టులలో విద్యార్థుల చేత తయారు చేయబడిన వివిధ రకాలైన ప్రాజెక్టులనుకూడ ప్రదర్శించారు. ఈ సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు ఉపాధ్యాయులు తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ రుద్రయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏవిఆర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో... జాతీయ సైన్స్ దినోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఏవిఆర్ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో ప్రిన్సిపాల్ విక్రమ్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. హై స్కూల్ ఇన్చార్జ్ సబీనా, ప్రైమరీ ఇన్చార్జ్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రిన్సిపాల్ విక్రమ్ బాబు సైన్స్ ప్రదర్శనను పరిశీలించారు. పాఠశాలలో ఎగ్జిబిషన్ నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. సైన్సు కు సంబంధించి కొత్త ప్రయోగాలు ఎలా నిర్వహించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి - ఏఐఎస్ఎఫ్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని స్థానిక బి టి పక్కీరప్ప భవన్ నందు ఏఐఎస్ఎఫ్ పట్టణ సమితి ఆధ్వర్యంలో పత్రికా విలేకరులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి అఖిల్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి శివమని హాజరై మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల, శంకరానంద జూనియర్ కళాశాల, సరస్వతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు నేటి నుంచి పరీక్షలు ప్రారంభం అవుతుంది కాబట్టి విద్యార్థులకు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు అదేవిధంగా డాక్టర్లు లను హెల్ప్ డెస్క్ ను నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్, మహేంద్ర, ముస్తఫా, అర్షద్ పాల్గొన్నారు.

## నాటు సారా తయారీదారులకు బెల్లం విక్రయిస్తే చర్యలు

### ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ రవిచంద్ర



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నాటు సారా నియంత్రణలో భాగంగా గ్రామాల్లో నాటు సారా తయారీదారులకు బెల్లం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆరు రవిచంద్ర వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్ రవిచంద్ర బెల్లం వ్యాపారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నాటు సారా తయారీదారులకు బెల్లం విక్రయించవద్దని, ఉద్దేశపూర్వకంగా సారా తయారీదారులకు బెల్లం అమ్మితే కేసులు నమోదు చేస్తామని సూచించారు. వ్యాపారులు ప్రతి 15 రోజులకు ఒకసారి తమ అంగళ్లలో బెల్లం నిల్వలు, అమ్మకం వివరాలు తమకు సమర్పించాలని చెప్పారు. నాటు సారా నిర్మూలనకై ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం కార్యక్రమం విజయవంతం చేయడానికి తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై వీరస్వామి, పోతులయ్య, బెల్లం వ్యాపారులు పాల్గొన్నారు.

## గంగవరంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండి

### ట్రైన్ డీఎస్పీ అస్రఫ్ అలీ, ఎస్ఐ శివాకు ఫిర్యాదు చేసిన గంగవరం ఎస్సీ కాలనీ ప్రజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఎం నారాయణ కాలనీ లో అక్రమంగా మద్యం అమ్ముతూ అలాగే దౌర్జన్యంగా ఆర్డిటి సంస్థకు చెందిన స్థలం ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని గంగవరం ఎస్సీ, ఎస్టీ కాలనీ ప్రజలు ట్రైనీ డీఎస్పీ అస్రఫ్ అలీ, ఎస్సై శివాకి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్సీ కాలనీ ప్రజలు మాట్లాడుతూ గంగవరం లో అక్రమంగా మద్యం అమ్ముతూ యువకులను, పెద్దలను తాగుడకు బానిసలు చేస్తున్నాడని వారు తాగొచ్చి ఇంట్లో గొడవలు చేస్తున్నారని అంతేగాక ఆర్డిటి కి సంబంధించిన స్థలం ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడని, ఆ స్థలంలో నాలుగు ట్రాక్టర్ ఎర్ర మట్టిని తోలించి క్లీన్ చేస్తున్నారని ఇది ఏమని గ్రామ ఎస్సీ, ఎస్టీ కాలనీ ప్రజలు మరియు ఆర్ డి టి స్కూల్ టీచర్ అడిగితే మమ్మల్ని దుర్భాషలాడి, మాపై దౌర్జన్యం చేస్తున్నాడని, అందువలన అతనిపై ఫిర్యాదు చేయడం జరిగిందని, మాపై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని ఆర్డిటి స్కూల్ స్థలమును స్వాధీనం చేసుకోకుండా, గ్రామంలో మద్యం అమ్ముకోకుండా చర్యలు తీసుకొని, మాకు న్యాయం చేసి మమ్మల్ని ఆదుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

## బడ్జెట్లో నాయి బ్రాహ్మణులకు కేటాయింపులపై హర్షం..

### -నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనంజయ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో నాయి బ్రాహ్మణుల కేటాయింపులకు నాయి బ్రాహ్మణుల రాష్ట్ర కన్వీనర్ ధనుంజయ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ ను రాష్ట్రఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ శుక్రవారం ప్రవేశపెట్టడం జరిగిందని, నాయి బ్రాహ్మణులకు సెవింగ్ షాపులకు ఉచిత కరెంట్ కు రూ.450కోట్లు, నాయిబ్రాహ్మణ కులవృత్తి చేస్తున్న వారికి మరియు చేతి వృత్తుల వారికిఆదరణ పథకం క్రింద రూ.1000కోట్లు బడ్జెట్



లో కేటాయించినదుకు, టిడిపి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యవుల కేశవ్ లకు, మరియు కూటమి ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బెలుగుప్ప మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇమామ్‌లు, మౌజన్ల గౌరవ వేతనాలు మసీదు బ్యాంకు ఖాతాలో జమ

### – జిల్లా మైనార్టీ అధికారి జి. రామసుబ్బారెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మసీదులలో పనిచేస్తున్న ఇమాములు, మౌజన్లకు రావాల్సిన గౌరవ వేతనాలు సంబంధిత మసీదుల బ్యాంకు ఖాతాల్లో జమ అయినట్లు జిల్లా మైనార్టీ , అదనప జిల్లా వక్ఫ్ అధికారి జి. రామసుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మసీదుల ముతవల్లీలు, మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్లు గమనించి, మసీదు బ్యాంకు ఖాతాల నుండి గౌరవ వేతనాలను ఇమామ్లు, మౌజనులకు చెక్ రూపంలో అందజేయాలని ఆయన తెలియజేశారు. వీటికి సంబంధించి యూ టిలైజేషన్ సర్టిఫికెట్లు కూడా అందజేయాలని తెలిపారు. ఈ గౌరవ వేతనాల పథకం ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డులో రిజిస్ట్రేషన్ చేసుకున్న, గుర్తింపు ఉన్న మసీదులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఇంకా చాలా యాజమాన్యాలు మసీదుల రిజిస్ట్రేషన్లకు అవసరమైన పత్రాలను సమర్పించలేదని, ప్రభుత్వ మార్గదర్శకాలను, ప్రభుత్వ పథకాలను పొందడానికి తగిన ధృవ ప్రతాలను 15 రోజుల్లోపు సమర్పించాలని, లేకపోతే మసీదుల ఇమాములు, మౌజనుల గౌరవ వేతనాలు జమ వాయిదా వేయబడతాయని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెం. 99666475 86, 9032557006 కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడుగా మంజల నరేంద్ర ఎన్నిక

### – పిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పిఎస్యూ విద్యార్థి సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను ధర్మవరం పట్టణంలో ఫిబ్రవరి 25 26 తేదీలలో నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగింది శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన మంజుల నరేంద్ర రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు రాజీలేని పోరాటాలు చేపడుతామని తెలిపారు. అంతేకాదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే తొమ్మిది నెలలు గడుస్తున్నా విద్యార్థులకు అందాల్సినటువంటి తల్లికి వందనం నిరుద్యోగ అభివృద్ధి జీవో నెంబర్ 77 రద్దు చేయాలని చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.అమలు చేయపోతే రాష్ట్ర వ్యాప్తంగా పి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతము అని ప్రభుత్వన్నీ హెచ్చరించారు.

## ఎల్‌ఆర్‌జి విద్యాలయంలో ఘనంగా సైన్స్ దినోత్సవం




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఎల్ ఆర్ జి విద్యాలయంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు ఈటి రామమూర్తి, రామకృష్ణ, చైతన్య గంగిరెడ్డి, ఉగ్రప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ అభివృద్ధికి శాస్త్రజ్ఞుల కృషిని ప్రజలలో సైన్స్ పట్ల అవగాహన పెంచి మూఢనమ్మకాలను పోగొట్టాలనే తాపత్రయంలో తమ ప్రాణాలను సైతం కోల్పోయారని విద్యార్థులకు డాక్టర్ ఈ టి రామమూర్తి వివరించారు. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన, పరిశీలన, పరిశోధన తత్వం పెంచుకోవాలని, భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణ సైన్సు కు మూఢనమ్మకాలకు గల వ్యత్యాసా లను ఉదాహరణలు, కృత్యముల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ చదివే పుస్తకాలలో గల సైన్స్ పాఠాలను తమ దైనందిక జీవితంలో అన్వయించుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఇ ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎల్ ఆర్ జి విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ఒకటి మార్చి నుండి 8 మార్చి 2025 వరకు సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్రీ చేతన్ వారి ఆదేశాల మేరకు జిల్లా నందలి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని శ్రీమతి సుధా వరలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ రోజున జిల్లా నందలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్లను మరియు ఆయాలకు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా కబడ్డీ మరియు కోకో మరియు రీల్ రన్ పోటీలను స్థానిక కొత్తచెరువు నందు ఆర్డిటి ఫీల్డ్ ఆఫీసు నందు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన అభ్యర్థులను రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుంది

### ఎమ్మెల్యే బాలకృష్ణ సారధ్యంలో

## మున్సిపాలిటీ మరింత అభివృద్ధి..

### – మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పురపాలక సంఘం పరిధిలో 27వ వార్డ్ పాండురంగ నగర్ పార్క్ నందు అసోసియేషన్ ప్రెసిడెంట్ అశ్వత్థ నారాయణ అధ్యక్షతన హిందూపురం మున్సిపాలిటీకి నూతనంగా నియమతులైన మునిసిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రోడ్లు, డ్రైన్లు, అయ్యప్ప స్వామి టెంపుల్ రెండవ క్రాస్ కల్వర్టు లను ఏర్పాటు చేయాలని చైర్ పర్సన్, మునిసిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ స్పందిస్తూ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ద్వారా నిధులు మంజూరైన వెంటనే పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగేంద్రమ్మ, రాఘవేంద్ర, సతీష్, టీడీపీ నాయకులు జయసింహ, జనసేనా నాయకులు నిమ్మకాయల రాము, మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం




కదిరి, మేజర్ న్యూస్: శ్రీ వాల్మీకి ఉన్నత పాఠశాల –కదిరి – సి.వి . రామన్ గా పేరుగాంచిన ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్టును కనుగొనడంతో ఆ రోజున సివి రామ౦ అపారమైన సేవలకు గుర్తింపుగా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించింది. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా వాల్మీకి ఉన్నత పాఠశాల నందు విద్యార్థులలో గల అనన్యసామాన్యమైన సాంకేతిక నైపుణ్యాలను చూపరులకు ప్రదర్శించడం జరిగింది . వాటిలో మెడికల్ క్యాంప్ లో వివిధ రకాల రక్త గ్రూపులు, షుగర్ పరీక్షలు మరియు బిపి పరీక్షలు విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు పరీక్షలు చేసి వారి మన్ననలను పొందారు. అలాగే భౌతిక శాస్త్రంలో సెల్ఫోన్ ద్వారా ప్రొజెక్టర్ ను చేయడం ,సెల్ ఫోన్ తో బల్బును , మిషన్స్ ను ఆపరేట్ చేయడం , వివిధ రకాల మిషన్స్ ని లైవ్ లో చూపించడం, వాటర్ అలారం, మంకీ గాన్ , ఎలక్ట్రిక్ థింగ్స్ ను ప్రదర్శించడం జరిగింది. అలాగే జీవశాస్త్రంలో మనిషిలో రక్త ప్రసరణ ఏ విధంగా జరుగుతుందో, ఏవిధంగా పనిచేస్తుందో ఊపిరితిత్తులు ఏ విధంగా పనిచేస్తాయో హార్ట్ బీట్ ఎలా ఉంటుందో చిన్న చిన్న గాయాలకు ఎలాంటి మందులు వాడాలి ఫేస్ క్రీమ్ వాడకుండా సహజ పద్ధతుల ద్వారా అందంగా ఎలా ఉండడం మొదలగునవి లైవ్ లో విద్యార్థులకు ,తల్లిదండ్రులకు చూపించారు .రసాయనశాస్త్రంలో గ్యాస్ ఎలా ఉత్పత్తి చేయడం మరియు కెమికల్స్ లేకుండా అగ్రికల్చర్ లో అధిక దిగుబడి వచ్చేలాగా పంటలు పండించడం టాబ్లెట్స్ లో ఎలాంటి రసాయనాలు కలిసి ఉంటాయి వీటిని అన్నింటినీ ప్రదర్శించడం జరిగింది. 530 మంది విద్యార్థులు 276 లైవ్ ప్రాజెక్ట్ వర్క్ చేసి దాదాపు 2000 మంది విద్యార్థులకు ,పెద్దలకు నాలెడ్జ్ ని ఇవ్వడం జరిగింది. విద్యార్థులను ,ఉపాధ్యాయులను యాజమాన్యం అభినందించడం జరిగింది .సైన్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం ను పాఠశాల అధినేత అనిల్ కుమార్ రెడ్డి , పవన్ కుమార్ రెడ్డి అభినందించడం జరిగింది.

## ఏ ఒక్క వర్గానికి మేలు చేయని బడ్జెట్

### – ఎన్నికల హామీల అమలుకు బడ్జెట్‌లో కేటాయింపులు ఎక్కడ

### – సీఎం,డిప్యూటీ సీఎం,లోకేష్ హామీలు ఏమయ్యాయి

### – నగర మేయర్ మహమ్మద్ వసీం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క వర్గానికి మేలు చేయని రీతిలో బడ్జెట్ ప్రవేశపెట్టిందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.రాష్ట్ర బడ్జెట్ పై తన క్యాంపు కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు.బడ్జెట్ లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు నిధులు కేటాయింపులు చేస్తారని ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూశారన్నారు.రైతులు మహిళలు, నిరుద్యోగులు,విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలలో బడ్జెట్ లో మోసం చేశారని విమర్శించారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని, మహిళలకు సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలకు నిధుల కేటాయింపు ఎక్కడ అని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎక్కడని,కాపు నేస్తం ఏమైందని,కొత్త ఉద్యోగాల ప్రస్తావన ఏదని,ఉద్యోగులకు ఇస్తామన్న ఐఆర్ ఏమైందని,పీఆర్సీని అమలు హామీపై బడ్జెట్ లో ప్రస్తావన ఏదని ఆయన ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు బడ్జెట్ లో వాటి కేటాయింపులకు పొంతనే లేదని విమర్శించారు.సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,నారా లోకేష్ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజల పట్ల కూటమి నేతల వైఖరి ఏమిటోబడ్జెట్ ద్వారా తేటతెల్లం అయ్యిందని విమర్శించారు.

## సమర్ధన ఎడ్యుకేషనల్ సంస్థ సేవలు అభినందనీయం

### – బిజెపి జిల్లా అధ్యక్షులు జి. ఎం. శేఖర్

హిందూపురం మేజర్ న్యూస్:–భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జి .ఎం .శేఖర్ 29వవివహ మహోత్సవ కార్యక్రమం కోడికొండ చెక్ పోస్టులోని సమర్ధన ఎడ్యుకేషనల్ సంస్థయందు నిర్వహించారు.. ఈ సందర్భంగా జిఎం శేఖర్ స్వామి మాట్లాడుతూఈ సమర్ధనా ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారాఅనేక మంది దివ్యంగుల కు,అన్ని రకాలవిద్యలు నేర్పి,వారికిబెంగళూరు లాంటి మహా నగరంలోఉద్యోగ అవకాశాలు కల్పించడం అనేదిచాలా గొప్ప విషయమని, తనవంతు సహాయంగా ఏమి చేయడానికి అయినానేనుఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని, అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చేఏ విధమైన సహాయ సహకారాలు గాని, వీరి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ స్కీమ్ లు అయినావచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు , ఈ దివ్యంగుల సమక్షంలోనే జిఎం శేఖర్ స్వామి 29 వవివాహ మహోత్సవం వేడుకనువారితోనే కేక్ కట్ చేసి వేడుకను జరుపుకున్నారు, ఆనందంగా వారితోనే ఉండివాళ్ళు చెప్పే మాటలు వింటూఇంతవరకు వివాహ వేడుకను ఎప్పుడుఇలా చేసుకోలేదని ఖచ్చితంగా మరోసారి వచ్చి తనవంతు సహాయసహకరం అందచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ అమర్ దేవేంద్ర లేపాక్షి మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి, నాయకులు ఆది మూర్తి, లేపాక్షి మండల ప్రధాన కార్యదర్శి శిరి వరం నరసింహమూర్తి, రాష్ట్ర ఎస్సీ మోర్చా స్వాతి, మాజీ సర్పంచ్ గోపాల్, యువ నాయకులు సాయి, చంద్ర , యువ మోర్చా నాయకులు రాజు ,సమర్ధన ఎడ్యుకేషనల్ సంస్థ ప్రతినిధులు వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.



# నందమూరి బాలయ్యను సన్మానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర,మేజర్ న్యూస్: హిందూపురం ప్రజల ఆదరాభిమానం సంపాదించుకొని మూడుసార్లు ఎన్నికలలో పోటీ చేసి వరుసగా మూడుసార్లు తిరుగులేని విజయం సాధించి, అదేవిధంగా బసవతారకం క్యాన్సర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవలందిస్తున్న నందమూరి బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారం రావడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా వెలగపూడిలోని సచివాలయంలో శుక్రవారం హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణను పద్మభూషణ్ పురస్కారం వరించిన తర్వాత తొలిసారిగా కలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. అనంతరం ఆయన బాలయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. తనకు వ్యక్తిగతంగా సన్నిహితుడైన ఎం.ఎస్. రాజును బాలయ్య ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మడకశిరలో జరుగుతున్న



అభివృద్ధి కార్యక్రమాల గురించి బాలయ్య ఆరా తీశారు. పద్మభూషణుడు బాలయ్యను కలుసుకోవడం పట్ల ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## భిక్షాటన చేస్తున్న చిన్నపిల్లల తల్లులకు కౌన్సిలింగ్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో నెలల చిన్నారుల పిల్లల తల్లులు భిక్షాటన చేస్తున్న వారిని శుక్రవారం పట్టణ పోలీసులు స్టేషన్ కు తరలిం చారు. సందర్భంగా అని పట్టణ సీఐ పివి నారాయణరెడ్డి స్పందిస్తూ నెలలు తిరగని చిన్నపిల్లలను చూపిస్తూ భిక్షాటన చేస్తున్న నలుగురు చిన్నారి తల్లులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వీరిని సమత స్వచ్ఛంద సంస్థ వారికి అప్పగించి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది శ్రీనివాసులు నాయుడు, పోలీసులు పాల్గొన్నారు.

## 2న సిమ్స్ ఆస్పత్రిలో ఉచిత మెడికల్ క్యాంపు

కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని హరీష్ రోడ్డు లో ఉన్న సిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు మార్చి 2న ప్రముఖ వైద్యులచే ఉచిత శాస్త్ర చికిత్సల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి ఎండి ప్రకటించారు. శిబిరంలో అపెండిక్స్, హెర్నియా, కిడ్నీ సమస్యలు, షుగర్, ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఈ శిబిరం నిర్వహిస్తున్నామని, ఆయా జబ్బులున్న వారు తమ వెంట ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ కార్డు తో హాజరుకావాలని కోరారు.

# సబ్సిడీ రుణాల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలి

**- గ్రామసభల ద్వారా అర్హులను ఎంపిక చేయాలి - బీసీ కార్పొరేషన్ ఎదుట ధర్నాలో నాయకుల డిమాండ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బిసి, ఈ బిసి ప్రజలకు సబ్సిడీ రుణాల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించి.. గ్రామసభలు ఏర్పాటుచేసి ఎంపిక చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బీసీ కార్పొరేషన్ కార్యాలయం ముందు బీసీ రుణాలు అందరికీ అందేలా చూడాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ జోక్యం వలన బీసీ సబ్సిడీ రుణాలు అర్హులైన వారికి అందడం లేదన్నారు. బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు గ్రామసభలు ఏర్పాటు చేసి ఎంపిక చేయాలని అప్పుడే లబ్ధిదారికి రుణం అందుతుందని, సీఎం చంద్రబాబునాయుడు మంచి ఉద్దేశంతో బీసీ సబ్సిడీ రుణాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందన్నారు. రాజకీయ జోక్యం చేసుకొని సబ్సిడీ లోన్లు నీరుగా అరుస్తున్నాయి ఇది సరైంది కాదని హెచ్చరించారు. కార్పొరేషన్ దగ్గర బీసీ సబ్సిడీ రుణాలు అందరికీ అందించాలని ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం కు




వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి రామకృష్ణ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, చేతి వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు కార్యదర్శి భూషణ, వవీ రాంజి, గౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ, యువజన సమాఖ్య జిల్లా నాయకులు ధను, నాయి బ్రాహ్మణ వృత్తి దారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, గీత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి రఘు, రైతు సంఘం నాయకులు రామకృష్ణ భాష వెంకట్ రాముడు, నారాయణస్వామి, శీవ,ఆదినారాయణ, దుర్గాప్రసాద్, సిపిఐ నగర కార్యదర్శి అలిపిర తదితరులు పాల్గొన్నారు.

## బడి బస్ రాక విద్యార్థులకు అవస్థలు

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:- ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యంతో పుట్టపర్తి మండలం జగరాజుపల్లి లోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. బడి పిల్లల కోసం ఏర్పాటుచేసిన ఆర్టీసీ బస్సు రాకపోవడంతో సాయంత్రం 6 గంటలైనా బాలబాలికలు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. జగరాజు పల్లి నుంచి పుట్టపర్తికి దాదాపు 7 కిలోమీటర్ల దూరం ఉండడంతో ఇండ్లకు చేరుకోవడానికి బాలికలు ఇబ్బందులు పడ్డారు. వారిని తీసుకురావడానికి తల్లిదండ్రులు సైతం అవస్థలు పడినట్లు తెలిపారు. బస్సు రాకపోవడాన్ని పాఠశాల యాజమాన్యానికి తెలపకపోవడం వెనుక ఆర్టీసీ నిర్లక్ష్యం ఎంతో ఉందని రుజువు అవుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల భద్రతపై ఆర్టీసీకి ఎంత మాత్రం చిత్తశుద్ధి తో ఉన్నదో తెలుస్తోంది. దీనిపై డిపో మేనేజర్ ను వివరణ అడగగా ఆర్టీసీ బస్ లు శ్రీశైలం కు వెళ్ళాయని అందువల్ల బడి బస్ లేటుగా వెళ్లిందని అప్పటికే అక్కడ విద్యార్థులు వెళ్లిపోయారని తెలిపారు

## విజ్ఞాన ప్రదర్శన



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఇక్రా క్రియేటివ్ స్కూల్లో సైన్స్ డే సందర్భంగా విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు వివిధ రకాల విజ్ఞాన ప్రయోగాలు ప్రదర్శించారు. విద్యా ర్థులు తయారుచేసిన శాస్త్రీయ ప్రదర్శనలు, మరియు మోడల్స్ అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమం విద్యార్థులకు విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాసిర్ విద్యార్థులను శాస్త్ర రంగంలో కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వశిష్ట పాఠశాలలో సైన్స్ డే



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వశిష్ట పాఠశాలలో సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని సైన్స్ డే విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి-1 సురేష్, ప్రభుత్వ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులైన పవన్ కుమార్ (బయాలజీ ),హరినాథ్ రెడ్డి (ఫిజిక్స్ ), మహేందర్ రెడ్డి (ఫిజిక్స్) , గౌరి శంకర్ రెడ్డి( ఫిజిక్స్ ) ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థు లు తయారు చేసిన ప్రాజెక్ట్ వర్క్ను పరిశీలించి అవి ఏ విధంగా పనిచేస్తాయో విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో వశిష్ట పాఠశాల కరస్పాండెంట్ పిట్టా శివ శంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ పావని వశిష్ట, వైస్ ప్రిన్సిపాల్ గంగాద్రి, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రెడ్డి రమణ, అమానుల్లా, గంగప్ప, నళిని, నైమా, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి తెలియజేయడం జరిగింది. అలాగే సైన్స్ డే ప్రాజెక్ట్స్ తయారు చేయడంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## కూటమి ప్రభుత్వంలో మైనార్టీ అభివృద్ధి..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం లోనే మైనార్టీలకు సరైన న్యాయం చేస్తారని మైనార్టీ సెల్ నాయకులు జౌళి బాబా, సీనియర్ నాయకులు,ముతవల్లి తుమ్మల మహబూబ్ బాషా, నిజాం, ఆర్ఎంపీ జాకీర్, పేర్కొన్నారు. శుక్రవారం సీనియర్ నాయకులు మహబూబ్ బాషా స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో మైనార్టీలకు 5,434 కోట్లు కేటాయించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గత వైసీ ప్రభుత్వంలో మైనార్టీలకు చిన్న చూపు చూశారన్నారు. కనీసం మౌజన్,లు ఇమామ్లకు జీతాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కుటుంబ ప్రభుత్వం రాగానే ఇమామ్లకు వేతనాలు చెల్లిస్తూ వారిని ఆదుకోండి అన్నారు. బడ్జెట్లో మైనార్టీలకు అధిక నిధులు కేటాయించడం వల్ల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు మందోజి ఆరిఫ్ ఖాన్, చికెన్ షాను, షబ్బీర్, చాంద్ బాషా, గండికోట ఇర షాద్, పొగాకు శాన్వాజ్ సున్నం పల్లి రంగారెడ్డి, బాబాసాహెబ్ పల్లి రామాంజి పాల్గొన్నారు.



## ఎక్సైజ్ శాఖలో ద్విచక్ర వాహనాలు వేలం

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:- ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మూడు ద్విచక్ర వాహనాలు ఒక కారును వేలం వేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ జిల్లా అధికారి గోవింద నాయక్ ఆధ్వర్యంలో కార్యాలయం



ముందు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వేలం వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ నాగరాజు మాట్లాడుతూ మూడు ద్విచక్ర వాహనాలు ఒక కారు జీఎస్టీ తో కలిపి మొత్తం 75520 రూపాయలు వేలంలో దక్కించుకోవడం జరిగిందన్నారు. ఈ వాహనాలు వేలం వేయడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉమా మనోహర్రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
### - సివిల్ రైట్స్ డే లో పాల్గొన్న ఎమ్మార్వో

కొత్తచెరువు మేజర్ న్యూస్ : కొత్తచెరువు మండల పరిధిలోని మీర్జాపురం గ్రామం లో ఎస్సీ కాలనీ లోని ఆర్డిటి స్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్వో తో పాటు తదితర నాయకులు రెవెన్యూ సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొని ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన హక్కుల గురించి ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హక్కులను తెలుసుకోవడం ద్వారా న్యాయం పొందవచ్చునని వెనకబడిన కులాల కోసం సివిల్ ప్రతి నెల చివరి రోజు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు సమస్యలపై స్పందించాలన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరాలు తెలుసుకొని సక్రమంగా అందేలాగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి కుల తన పత్రాలు జారీలో ఏమైనా సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు అలాగే కుల వివక్షత లేకుండా ప్రతి ఒక్కరూ సమాజంలో మంచి జీవనం సాగించాలని ఆయన తెలియజేశారు ఎమ్మార్వో మీ గ్రామానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని కోరగా గ్రామానికి సంబంధించిన ఎస్సీ కాలనీ వాసులు మా కాలనీకి ఎన్నో సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మా కాలనీకి స్మశాన వాటిక లేదని స్మశాన వాటిక చాలా అవసరమని వాటిని త్వరగా పూర్తి చేయాలని కాలనీవాసులు కోరడం జరిగింది దానికి ఎమ్మార్వో దీనిపై వెంటనే చర్య తీసుకుని మీ కాలనీకి స్మశానవాడిని ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డీవీఎంసీ సభ్యులు పైపల్లి గంగాధర్ సోదినపల్లి రామాంజినేయులు శ్రీనివాస్ నాయక్ మరియు కొత్తచెరువు మండల ఎమ్మార్వో నీలకంఠారెడ్డి రెవెన్యూ సిబ్బంది మండల రెవెన్యూ అధికారి రాంగోపాల్ రెడ్డి మరియు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ సురేష్ బాబు డిజిటల్ అసిస్టెంట్ చిరంజీవి తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్ అంజన్ రెడ్డి , అనిల్ కుమార్ డీలర్ ఫణిందర్ రెడ్డి పాల్గొన్నారు

## నరహర ఆశ్రంలో అగ్నిహెూామం



హిందూపురం మేజర్ న్యూస్: నరహర ఆశ్రమములో వైదిక పద్దతిలో అగ్నిహెూామం ఘనంగా నిర్వహించారు. ప్రజలు సంతోషంగా ఉండాలని వాతావరణ కాలుష్యం తొ పాటు ఎన్నో రోగపిడితే భాదలనుండి ప్రజలను కాపాడవలనని దేవుడు అనుగ్రహించాలని దేవుణ్ణి ప్రార్ధిస్తూ అగ్నిహెూామాలు జరిపించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమములో యోగ సాధకులు టీచర్ శంకర్ వెంకటేష్ రిటైర్డ్ సిరికల్చర్ ఆఫీసర్ దేవాంగం శంకరప్ప రిటైర్డ్ ఎమ్మార్వోశివన్న బాలాజీ క్రిష్టప్ప లక్ష్మీనారాయణ డాక్టర్ సంధ్యా లక్ష్మి కృష్ణక్లోత్ సెంటర్ యం.శ్రీనివాసులు ప్రమోద్ నాథ్ సుహాస్ పాల్గొన్నారు.

## ఆలయ చైర్మన్ కర్ణం రమానందన్‌ను సన్మానించిన యువ నాయకులు

లేపాక్షి, మేజర్ న్యూస్:మహాశివరాత్రి ఉత్స వాల విజయవంతం కోసం లక్షల రూపా యల సొంత నిధులు ఖర్చు చేసి, అన్ని విధా ల ఉత్సవాలను విజ యవంతం చేసిన ఆలయ చైర్మన్ కరణం రమ నందన్ ను లేపాక్షి యువ నాయ కులు ఘనంగా సన్మా నించి అభినందనలు తెలిపారు. శుక్రవారం టిడిపి యువ నాయ కుడు బుల్లెట్ రవి, బిజెపి నాయకుడు అంజి దేవాలయా వరణంలో చైర్మన్ ను పూలమాలలు, దృశ్యాలువలు కప్పి ఘనంగా సన్మా నించారు. అనంతరం చైర్మన్ వారిని సన్మా నించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మూర్తి, తిప్పిరెడ్డి, అనిల్, వెంకటేష్ ,రాజు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండలం పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ సొంత ఆలోచనలతో తయారు చేసిన ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటాము అన్నారు. రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధృవీకరించిన రోజు అన్నారు. దీంతో ఆ రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. భారతదేశ గడ్డపై చదువుకుని, తలమానికమ్మైన పరిశోధనలు జరిపి సైన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి రామన్ అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని గొప్పగొప్ప



శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరి మనదేశ గౌరవాన్ని పెంచాలని ఆకాంక్షించారు ప్రతి విద్యార్థి ప్రజలకు అవసరమైన పరిశోధనలు చేయాలని సూచించారు. ఇదే సందర్భంలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ అంశాలపై చేసిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. సైన్స్ ఉపాధ్యాయులు గిరిధర్ ప్రసాద్ .సరోజమ్మ సత్యనారాయణ రావు .సుజాత కృషితో విద్యార్థులు తమ ప్రయోగాలను పాఠశాల లో అమలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారని ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు తెలిపారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటాం
### - ముదిగుబ్బలో ఉద్రిక్తత పరిస్థితి -144 సెక్షన్ అమలు - డి.ఎస్.పి హేమంత్ కుమార్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం సంకేపల్లి గ్రామంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ వాహనాలపై దాడి జరగడంతో బాధితులు, ఆదినారాయణ యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేయడానికి స్టేషన్కు రాగా అదే సమయానికి వర్గానికి చెందిన పలువురు పెద్ద ఎత్తున స్టేషన్ ఎదుట గుమికూడడం తో రెండు వర్గాలకు చెందిన వారు పెద్ద ఎత్తున గుమికూడి, వాదులాడు కోవడంతో స్టేషన్ ఎదుట ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సమాచారం అందుకున్న డీఎస్పీ హేమంత్ కుమార్ హుటాహుటిన సిబ్బందితో కలిసి చేరుకొని, గుంపులు గుంపులుగా ఉన్న ఇరు వర్గాల చెందిన వారిని అక్కడి నుండి తరిమివేశారు. పట్టణంలో అదనపు పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం స్టేషన్లో సిబ్బందితో, మీరు వర్గాల వారి తోను చర్చించారు. పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ



సంఘటనలు జరగకుండా అదనపు బలగాలను, 144 సెక్షన్ ను ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు విధాతతం కల్పించిన, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డిఎస్పీ హేమంత్ కుమార్ హెచ్చరించారు.

# ఇంటర్ పరీక్షలకు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ శాఖ పరంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: మార్చి 01. నుండి 20. తేది వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ శాఖ పరంగా పోలీసు భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ వి రత్న తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడతాయి జిల్లావ్యాప్తంగా 42 కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు జరుగుతాయన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతించరాదని పరీక్ష జరుగు సమయంలో పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్



ఫోన్ షాప్ లు తెరిచి ఉంచరాదన్నారు. కాలేజీ సెంటర్ వద్ద విధులు నిర్వహించిన సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగే విధంగా జిల్లాలోని పోలీసు అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ తెలియజేశారు.

## కస్తూర్బా స్కూల్ విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి కస్తూర్బా స్కూల్ నందు విద్యార్థులకు పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెంట్రల్ సీడ్స్ బోర్డు డైరెక్టర్ రమేష్ రెడ్డి విద్యార్థినిలు పబ్లిక్ నందు ఎగ్జామ్ రాసి జిల్లా లోని ఫస్ట్ ర్యాంక్ సాధిం చాలని చదువుకుంటేనే జీవితం లో ఉన్నత స్థాయి దిక్కు ఎదుగుతారని సమాజంలో గుర్తింపు సమాజంలో ఉన్నత స్థాయి గుర్తింపు రావాలంటే చదువు కోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షులు ఎం. నరసింహమూర్తి, హిందూపురం రూరల్ అధ్యక్షులు చక్రపాణి రెడ్డి, లేపాక్షి మండల ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి,మండల ఉపాధ్యక్షులు గోపాల్, లేపాక్షి మండలం యువ మోర్చా అధ్యక్షులు బి. రాజు, చంద్రశేఖర్, సాయికుమార్,స్కూల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు.

## కంది, ఉలవ కట్టెకు నిప్పు పెట్టిన దుండగులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సమీపంలోని యుద్ధ వద్ద రైతు అబ్దుల్ హుస్సేన్ కు చెందిన ఉలవకట్టె, కంది కట్టెకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం జరిగింది. దీనితో ఉలవ, కందికట్టే పూర్తిగా కాలిపోయింది. నువ్వు లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత రైతు వాపోయారు.





## ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ దృక్పథం పెంపొందించు కోవాలి...

### - ఇస్రో శాస్త్రవేత్తలు.

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం కొడిగెనహళ్లి గురుకుల పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్సు దినోత్సవ సందర్భంగా విద్యార్థులు సైన్సు మోడల్స్ ప్రదర్శించారు. పూర్వ విద్యార్థులు మరియు శాస్త్ర వేత్తలు హరినాథ్ అనంత్ మరియు కిషోర్ లు జడ్జిలుగా వ్యవహరించారు, బెస్ట్ మోడల్స్ ను సెలెక్ట్ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ మురళీ ధర బాబు తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ దృక్పథం,అవగాహన పెంపొందించుకొని వికసిత భారత్ కలను సాకారం చేసేందుకు పరిశోధనలు ఆవిష్కరణలతో ప్రణాళికా బద్ధంగా ముందుకు పోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు నాగమోహన్ పరవీన్ లక్ష్మి ప్రమీలలు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి, సాగునీటి వనరులకు నిధులు పెంచాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం రూ. 3.22 లక్షల కోట్ల అంచనాతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి, జిల్లా సాగునీటి వనరులకు నిధులు కేటాయింపులో అన్యాయం జరిగిందని, బడ్జెట్లో ఈ రెండు రంగాలకు నిధులు మరిన్ని నిధులు పెంచాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో 4 శాతం నిధులు మాత్రమే వ్యవసాయ రంగానికి నిధులు కేటాయింపులు చేయడం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం కనబడుతుందన్నారు. ధరల స్థిరీకరణ నిధి కి రూ .3వేల కోట్లు కేటాయించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తుంటే రూ. 300 కోట్లు మాత్రమే కేటాయించడం, వ్యవసాయ యాంత్రికరణ సబ్సిడీ పథకానికి నిధులు కేటాయింపు లేకపోవడం, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆదుకోవడానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. ఈ సంవత్సరం రూ.3,446 కోట్లు కేటాయించినప్పటికీ ఇందులో హంద్రీనీవా విద్యుత్ బిల్లులకే దాదాపు వెయ్యి కోట్లు ఖర్చవుతుందన్నారు. ఉద్యోగుల వేతనాలకు కొంత మొత్తం పోగా, ప్రాజెక్టుల కోసం మిగిలేది అతితక్కువే అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి. సాగునీటి రంగానికి నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## పండ్ల తోటలను సందర్శించిన విదేశీయులు



మడకశిర మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోతుల గుట్ట జక్కేపల్లి మరియు హారే సముద్రం గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న వివిధ పండ్ల తోటలను శుక్రవారం ఆర్డిటి ఏ ఎఫ్ ఎకాలజీ సంస్థ ఆధ్వర్యంలో నెదర్లాండ్ కు చెందిన లారా, మార్తా, అదేవిధంగా,ప్రిపేర్డ్ బై నేచర్ సంస్థ కు చెందిన రియా, సోఫియా, ఆర్డిటి ఏ ఎఫ్ ఎకాలజి సంస్థ నుండి ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీరభద్రారెడ్డి , ఫీల్డ్ కోఆర్డినేటర్ శంకర్ , ఫీల్డ్ సూపర్వైజర్ రమేష్ కలిసి పరిశీలించారు. పండ్లతోట ల పెంపకంపై వారు రైతులకు అవగాహన కల్పిస్తు,. పండ్ల తోటలను పెంచడం వల్ల రైతులకు వచ్చే ఉపయోగాలు, పలు అంశాలను రైతులకు వారు వివరించారు. ఈ కార్యక్రమం విదేశీయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధికి టీకాలు

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి టీకాలను మార్చి 1 వ తేదీ శనివారం నుండి మార్చి 30 వరకు వేయనున్నట్లు పశు వైద్యాధికారి చెన్నకేశవులు నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న టువంటి సచివాలయాలలో పశుసంవర్ధక సహాయకుల ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధికి సంబంధించిన టీకాలను వేయడం జరుగు తుందని,పశువుల కాపరులందరూ తమ పశు వులకు గాలికుంటు టీకాలు వేయించి, గాలికుంటు వ్యాధి నుండి వ్యాప్తి చెందకుండా సంరక్షించుకోవాలి ఆయన పాడి రైతులను కోరారు.

# వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు మృతి..

## - విధి నిర్వహణలో మానవత్వం చాటుకున్న ఎస్సై సుధాకర్ యాదవ్..

రామగిరి మేజర్ న్యూస్: మండలంలోని కలకవాండ్లపల్లి గ్రామ సమీపంలో గల మరవ వంక వద్ద మత్స్యకర్షణకు వెళ్లిన సాకే వెంకటేశులు (వయసు 50, తండ్రి లేట్ నాగప్ప) నీటిలో మునిగి చనిపోయిన ఘటన చోటుచేసుకుంది. మృతుడు స్వస్థలం పుట్టపర్తి మండలంలోని ఎనుముల పల్లి గ్రామమై, ప్రస్తుత నివాసం రామగిరి మండలంలోని కుంటిమద్ది గ్రామ శివారులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న రామగిరి ఎస్ ఐ ఎస్సై సుధాకర్ యాదవ్ తన సిబ్బంది, బంధుమిత్రుల సహకారంతో స్వయంగా చెరువులో దిగి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం పంపించి తన విధి నిర్వహణలో మానవత్వాన్ని చాటుకున్నారు...ఇక రెండో ఘటనలో, రామగిరి మండలంలోని కుంటిమద్ది చెరువు దగ్గర ఎన్ ఎస్ గేట్ నుంచి కుంటిమద్దికి వెళ్తుండగా బైక్ అదుపుతప్పి పడిపోవడంతో



బోయ చెంద్రా రాయుడు (వయసు 33, కుంటిమద్ది గ్రామానికి చెందినవారు) తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు అధికారులు తెలిపారు. రెండు సంఘటనలతో స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కేసులు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

# అంతా అంకెల గారడి.. అభూత కల్పన

**అనంతపురం మేజర్ న్యూస్ :** అంతా అంకెల గారడి - అభూత కల్పన అని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తొలి బడ్జెట్ సంఖ్య ఘనం - కేటాయింపులు శూన్యం. దశ - దిశ లేని.. పస లేని బడ్జెట్ ఇది. రాష్ట్రం గుల్ల.. బడ్జెట్ అంతా డొల్ల. ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా, ఎన్నికల వాగ్దానాలను పూర్తిగా విస్మరించారు. సూపర్ సిక్స్ పథకాలకు పంగనామాలు పెట్టారు. ఇతర హామీలకు ఎగనామం పెట్టారు. ఇది మంచి ప్రభుత్వం కాదు.. ముంచే ప్రభుత్వం అని తొలి బడ్జెట్తోనే నిరూపితం అయ్యింది. సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్. అన్నదాత సుఖీభవ పథకానికి కేవలం రూ.6,300 కోట్లు కేటాయించడం అరకొరనే. రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఎదురుచూస్తుంటే.. రూ.11 వేల కోట్లు నిధులు కావాల్సి ఉంటే.. కేంద్రం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ కోసం రైతులను నిరీక్షణకు గురి చేయడం అన్యాయం. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతుంటే .. ముష్టి రూ.300 కోట్లు ధరల స్థిరీకరణ నిధికి ఇవ్వడం ద్రోహమే . తల్లికి వందనం పథకానికి నిధుల్లో కోత పెట్టారు. రాష్ట్రంలో 84 లక్షల మంది విద్యార్థులకు కావాల్సింది రూ.12,600 కోట్లు అయితే.. రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే దాదాపు రూ.3వేల కోట్ల మేర విద్యార్థుల సంఖ్య తగ్గించదలుచుకున్నారా ?



దీపం 2 పథకానికి ఏడాదికి అవసరం అయిన నిధులు సంఖ్య రూ.4500 కోట్లు. బడ్జెట్లో ఉచిత సిలిండర్ల పథకానికి కేటాయింపులు రూ.2601 కోట్లు. కోటిన్నర లబ్ధిదారులు ఉండగా సగం మేర కోత పెట్టదలుచుకున్నారా ? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు. రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ లో నెలకు రూ.350 కోట్లు కేటాయించే పథకానికి.. నిధులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వానికి మనసు రాలేదు. నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకాన్ని మాయం చేశారు. కోటిన్నర మంది మహిళలను అన్యాయం చేశారు. రూ.10 లక్షల వరకు ఉచిత రుణాలు అని చెప్పి ఒక్క రూపాయి కేటాయించకుండా డ్వాక్రా మహిళలను మోసం చేశారు. నిరుద్యోగ భృతి పథకం ఊసే లేదు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదు. నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేలు ఇస్తామని చెప్పి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా 50 లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను వంచించారు. రాష్ట్ర రాజధానికి ఒక్క రూపాయి కేటాయించకుండా అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం మీ అవివేకానికి నిదర్శనం. రాష్ట్ర ప్రజలను మోసం చేసి , ఎన్నికల హామీలను గాలికి వదిలేసి మసి పూసి మారేడు కాయ చేశారు. ఈ బడ్జెట్లో విజన్ లేదు, విజ్ఞం లేదు, కేవలం ఇంద్రజాలమే. మిషన్ లేదు మీనింగ్ లేదు కేవలం మహేంద్రజాలమే.

# బుగ్గ రామేశ్వర దేవస్థాన సన్నిధిలో పరిటాల శ్రీరామ్

ధర్మవరం మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాల్వబుగ్గలోని శ్రీ బుగ్గ రామేశ్వర దేవస్థాన సన్నిధిలో జరిగిన రథోత్సవంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ ఆహ్వానం మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లా శైవ క్షేత్రమైన శ్రీ బుగ్గ రామేశ్వర దేవాలయంలో పాల్గొనడం స్వామి వారి సన్నిధిలో గడపడం తనకెంతో ఆనందాన్నిస్తోందని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ రథోత్సవంలో స్థానిక శాసన సభ్యురాలు గౌరచరిత తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరవ వెంకటరెడ్డి పాల్గొన్నారు.



# ఆర్డీటీ నూతన గృహాలను ప్రారంభించిన స్పెయిన్ దేశస్తులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో ఆర్డీటీ సంస్థ సహకారంతో నూతనంగా నిర్మించిన 17 నూతన గృహాలను స్పెయిన్ దేశస్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా హౌసింగ్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్డీటీ ఎటిఎల్ సుధాకర్ మాట్లాడుతూ గతంలో నిదనవాడ గ్రామంలో 80 గృహాలు నిర్మించామని తెలిపారు. దాదాపు ఇప్పటి వరకు 97 గృహాలను నిర్మించి వారికి అవసరమైన మౌలిక వసతులను కల్పించామని తెలియజేశారు.ఆర్డీటీ సంస్థ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్స్ కృష్ణారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, వన్నూరు స్వామి, స్వర్ణలత, నారమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రీసర్వేని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జాయింట్ కలెక్టర్

శింగనమల,మేజర్ న్యూస్ : రీసర్వేని రైతులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శింగనమల మండలంలోని మట్లగొంది గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే పైలెట్ గ్రామాలలో రీసర్వే టీం సభ్యులు నిర్ణీత సమయానికి హాజరుకావాలన్నారు. రీసర్వే కోసం ప్రతి గ్రామంలో 4 టీంలు ఏర్పాటు చేయగా, ఉదయం రెండు టీంలు, మధ్యాహ్నం రెండు టీంలు గ్రౌండ్ ట్రూ థింగ్ ప్రక్రియను ప్రజల సమక్షంలో చేయడం జరుగుతోందన్నారు. ప్రజలకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి వారి గ్రామంలో ఏరోజు ఎక్కడ రీసర్వే జరుగుతుందో సమాచారం ఇవ్వడం జరుగుతోందని, రీసర్వేని ఉపయోగించుకోవాలని కోరారు. క్షేత్రస్థాయిలో పక్కాగా రీసర్వే చేపట్టాలని రీసర్వేని ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని, రీసర్వేపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు, ప్రభుత్వ స్థలాలు సరిహద్దులను పక్కాగా నిర్ణయించాలన్నారు. రీ సర్వే గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని,



వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేయాలన్నారు. రీసర్వే చేసే పొలాల సమాచారం రైతులకు ముందుగా తెలిపి వారి సమక్షంలో సర్వే పనులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, వంకలు, రహదారులు విస్తీర్ణములు సక్రమంగా నమోదు చేయాల న్నారు. వివాదమైన భూముల విషయంలో ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య,కెఆర్సీ ఎస్డీసి తిప్పేస్వామి, సర్వే ఏడి రూప్ల నాయక్,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నిరాశపరిచిన బడ్జెట్ : ఏపీటీఎఫ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్ ఉపాధ్యాయ రంగానికి తీవ్ర నిరాశ కల్పించిందని ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి శ్రీ బి నర్సింహులు పత్రికా సమావేశంలో వాపోయారు రాష్ట్ర బడ్జెట్ లో ఉద్యోగులకు 2023 జూలై నుండి అమలు కావలసిన పన్నెండవ పిఆర్సి నిధుల గురించి గానీ, ఆర్థిక బకాయిల గురించి గానీ, ప్రస్తావన లేకపోవడం బాధాకరం. అదేవిధంగా, పిఆర్సి అమలు చేసే వరకు ఐఆర్ ఇచ్చేందుకు కూడా ఎటువంటి నిధులు కేటాయించకపోవడం దారుణం. కొఠారి కమిషన్ చెప్పిన విధంగా బడ్జెట్లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించకపోవడం చూస్తే ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుంది.అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటూ బడ్జెట్లో నూతన పిఆర్సి ప్రస్తావన లేకపోవడం చూస్తుంటే ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ బాటలోనే పయనిస్తున్నట్లుగా ఉంది. ప్రభుత్వం వెంటనే పెండింగ్ డి ఏ లను, మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా, ఐ ఆర్ ను ప్రకటించి 2023 జూలై నుంచి అమలు కావలసిన పన్నెండవ పిఆర్సి నకు తక్షణం కమిషన్ నియమించాలని,పిఆర్సీ అమలు చేసే వరకు మధ్యంతర భృతిని ఇచ్చేందుకు కూడా ఎటువంటి నిధులు కేటాయించకపోవడం దారుణం. కొఠారి కమిషన్ చెప్పిన విధంగా రాష్ట్ర బడ్జెట్లో విద్యకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాల్సి వుండగా ,ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వము మొత్తము బడ్జెట్ లో కేవలం 9.86 శాతం



మాత్రమే ప్రాథమిక విద్యకు కేటాయించడం వల్ల ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుంది. నాడు నేడు రెండవ ఫేజ్ లో నిధులు లేక నిలిచిపోయిన పాఠశాలలకు నిధుల కేటాయింపు ప్రస్తావన లేదు. ప్రభుత్వం మ్యానిఫెస్టో లో ప్రకటించిన విధంగా మెరుగైన ఫిట్మెంట్ తో 12వ పిఆర్సీకి,మధ్యంతర భృతికి,11వ పిఆర్సీ బకాయిలకు,పిఎఫ్ ఋణాల చెల్లింపులకు,ఎపిజియల్ ఐ,ఫైనల్ పేమెంట్లకు,సరెండర్ లీవ్ బిల్లుల చెల్లింపులకు నిధులను కేటాయించి ఉద్యోగుల ఆర్థిక సమస్యలపై అసెంబ్లీలో ప్రకటన చేయాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వపాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తింపచేసి ప్రభుత్వపాఠశాలల బలోపేతానికి దోహదం చేయాలన్నారు. ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ డిమాండ్ చేస్తుంది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వల్ల రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ నాయకులు రంగనాయకులు ఈశ్వరయ్య మహేష్ తిప్పేస్వామి సుహేల్ మన్సూర్ నస్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నిరాశపరచిన బడ్జెట్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఉద్యోగులకు సంబంధించి న వేతన సవరణకు సంబంధించి ఎటువంటి నిధులు కేటాయించకపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ నింపిందని ఆంధ్ర ప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 12వ వేతన సవరణకు సంబంధించి ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యమైనప్పటికీ ఎన్నికల ముందు ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిన ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని అసలు పట్టించు కోకపోవడం అదేవిధంగా బకాయిలుగా ఉన్న కరువు భత్యం ఇప్పటి వరకు ఒకటి కూడా చెల్లింపు చేయకపోవడం ఉద్యోగుల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వం నికి గల నిర్లక్ష్యంకను నిదర్శనమేనని, నేటి బడ్జెట్లో వేతన సవరణకు ఎటువంటి కేటాయింపులు కేటాయించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 30% మధ్యంతర భృతిని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు తమ ఆర్థికపరమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ చేపడతారని తెలిపారు.

## సంక్షేమానికి కోతలు

### - వైఎస్ఆర్సీపి అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి



మడకశిర, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ సంక్షేమానికి కోతలు విధించే బడ్జెట్ గా ఉందని వైయస్సార్సీపి అధికార ప్రతినిధి ఆనంద రంగా రెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ లో అనేక పథకాల ప్రస్తావనే లేదని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పించన్లను కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి లబ్ధిదారుల సంఖ్యను క్రమంగా తగ్గించడం దారుణం అన్నారు. ఎన్నికల సమయంలో వయసు తగ్గించి పింఛన్లను ఇస్తామని పదేపదే ప్రచారం చేసి ఓట్లు దండు కొని ఆ విషయం పూర్తిగా విస్మరించారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పింఛన్ పొందుతున్న పురుషులు మరణిస్తే వెంటనే వితంతువులైన వారి భార్యలకు పింఛన్ మంజూరు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఒక్క పింఛన్ కూడా వితంతువులకు బదిలీ చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుత కేటాయింపులు గమనిస్తే కొత్త పింఛన్ల తో పాటు ఉన్న పింఛన్లను కూడా కోత విధించే విధంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ తో పాటు ఎన్నికల సమయంలో ను కూటమి పార్టీల నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు.

## వ్యక్తిపై దాడి..ఐదుగురిపై కేసు నమోదు

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని లక్ష్మీనగర్లో ఓ వ్యక్తిపై ఐదుగురు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన శుక్రవారం జరిగింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ... గూడెషెడ్ కొట్టాలకు చెందిన గూదురు మారుతి తన చెల్లలు అరుణ లక్ష్మీనగర్లో నివాసముంటోంది. అయితే అరుణ కుమారుడు నందవర్ధన్ కొడుతుంటే గమనించినమారుతి మందలించాడు. దీంతో నందవర్ధన్ అక్కడి నుంచి వెళ్లి నలుగురు వ్యక్తులను పిలుచుకుని వచ్చి మారుతిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. మారుతి పిర్యాదు మేరకుకేసు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు.

## ప్రీకాట్ 'బి' మిల్లు మూతపడకుండా కాపాడండి

### - జిల్లా కలెక్టర్ కు ఏఐటీయూసీ నాయకులు వినతి అందజేత




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ఏఐటియుసి నాయకులు కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ చేతన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరిగి మండలం కొడిగేనహళ్లి పంచాయితీలో ఉన్న ప్రీకాట్ 'బి' మిల్లు మూతపడకుండా కాపాడాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు వేమయ్య యాదవ్ మరియు ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనికెల్టిపల్లి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈమిల్లు 1983వ సంవత్సరంలో ఏర్పడిన ప్రీకాట్ 'బి' మిల్ చరిత్ర ఎంతో ఘనమైనదనీ ఎందరో కార్మికుల కుటుంబాల్ని పెంచి, పోషించి ఉన్నతమైన స్థానంలో నిలబెట్టిన చరిత్ర ఈ మిల్లుకు దక్కిందని, కార్మికులకు, కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న మిల్లును కాపాడాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి. బాబు, మిల్లు ప్రధాన కార్యదర్శి మారుతి రెడ్డి పాల్గొన్నారు.

## మద్యం కేసుల్లో

# పట్టుబడిన వాహనాల వేలం

### - 37 వాహనాల ద్వారా రూ.4,38,429 ఆదాయం

రాయదుర్గం, మేజర్ న్యూస్: కర్నాటక నుండి అక్రమంగా మద్యం తరలించిన కేసులలో పట్టుబడిన 37 వాహనాలను శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి బి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం వేశారు. వాహనాల వేలం ద్వారా జీఎస్టీతో కలిపి మొత్తం రూ.4,38,429ల ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు. 72 కేసుల్లో పట్టుబడిన 321.21 లీటర్ల అక్రమ మద్యాన్ని ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురం చెక్పోస్ట్ ను తనిఖీ చేసి, సిబ్బందికి సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

రాయదుర్గం, మేజర్ న్యూస్: జిల్లా తో పాటు రాయదుర్గం నియోజకవర్గంలోని రాయదుర్గం, కణేకల్లు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి బి. రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని, మా సిబ్బందితో విస్తృత తనిఖీలు చేపట్టి బెల్టు షాపుల నిర్వహిస్తున్నట్లు రుజువు అయితే కఠినచర్యలకు ఉపక్రమిస్తామని ఆయన తెలిపారు. దాబాలు, రెస్టారెంట్లలో కూడా మద్యం అమ్మితే కేసులు నమోదు చేసి, రిమాండ్ కు పంపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ జయనాథ్ రెడ్డి, స్థానిక ఎక్సైజ్ సీఐ మహేష్ కుమార్, ఎస్ఐ పవన్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.






## విద్యతోపాటు విలువలు పెంపొందించుకోవాలి

**- విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగు తీసేందుకు సైన్స్ ఫేర్ దోహదం**

**- నగర మేయర్ మహమ్మద్ వసీం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : విద్యార్థులు విద్యతోపాటు విలువలు పెంపొందించుకోవాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు.నగర సమీపంలోని ఎల్ ఆర్ జీ పాఠశాలలలో నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమానికి మేయర్ మహమ్మద్ వసీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న టాలెంట్ వెలుగు తీసేందుకు సైన్స్ ఫేర్ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.తాను కూడా అనంతపురం ఎల్ ఆర్ జీ ఉన్నత పాఠశాలలో చదువుకున్నానని మేయర్ గా ఎన్నో పాఠశాలలలో పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన తాను చదివిన పాఠశాలలో కార్యక్రమంకు హాజరుకాడవం ఆనందంగా ఉందని,ఈ అవకాశం కల్పించిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.ఎల్ ఆర్ జీ పాఠశాలలో నాటి నుండి నేటి వరకు విద్యతోపాటు విలువలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఇక్కడ చదివిన వారిలో ఎందరో నేడు ఉన్నతస్థాయిలో ఉన్నారని,వారిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ లో రాణించాలని సూచించారు.విద్యార్థులు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని తద్వారా ఎలాంటి ఒత్తిడిని అయినా ఎదుర్కొనే మనోధైర్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్,ప్రిన్సిపాల్ బొంతు ప్రసాద్,కరస్పాండెంట్ బాలస్వామి,హెడ్మాస్టర్ లియా,వినయ్ కుమార్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీంద్ర ప్రసాద్ ,శేఖర్ నాయకులు చింతకుంట మధు,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు నిత్యావసర వస్తువులు వితరణ



నల్లమాడ, మేజర్, న్యూస్ : ఆస్ట్రేలియా దేశానికి చెందిన భగవాన్ సత్య సాయి భక్తుల సహకారంతో పుట్టపర్తికి చెందిన షామీర్ ఆధ్వ ర్యంలో నల్లమాడ ప్రాథమిక పాఠశాల దివ్యాంగ విద్యార్థుల తల్లిదం డ్రులకు 90 కుటుంబాలకు మండల విద్యాధికారి వేమ నారాయణ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా చీర, దోవతి , నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు భక్తి గీతాలు ఆలపించి భజనలు చేశారు. ఈ సందర్భంగా షామీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాబా మార్గం లో ప్రయాణించాలని... చిన్నప్పటి నుంచే భక్తిని, సేవను అలవర్చుకోవాలని తెలిపారు. మానవసేవే మాధవ సేవ అన్న సత్యసాయి సూక్తిని ఆచరిస్తున్న ఆస్ట్రేలియా దేశ భక్తులకు ధన్యవాదాలని విద్యాధికారి వేమన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఆనంద్, రాధిక, పాఠశాల విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఊసే లేదు

**- యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి మూల్యం తప్పదు**

**- వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ హెచ్చరిక**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన తొలి హామీ అమలు కోసం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా ఎగనామం పెట్టారని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా తొలి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలు/నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారన్నారు. కానీ బడ్జెట్‌లో మాత్రం కనీసం యువత ప్రస్తావన కూడా తీసుకురాలేదన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి ఆ ఊసే ఎత్తలేదని, నిరుద్యోగ భృతి కోసం రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు. ఎన్నికలకు ముందు వాలంటీర్లకు జగన్ ఇస్తున్న రూ.5 వేల ఆర్థిక సాయం కంటే తాను రూ.10 వేలు ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా వాలంటీర్ల ప్రస్తావనే లేదన్నారు. దీన్నిబట్టి వాలంటీర్ల వ్యవస్థకు కూటమి ప్రభుత్వం మంగళం పాడినట్టేనని స్పష్టమవుతోందన్నారు. యువతను దారుణంగా మోసం చేసిన కూటమి ప్రభుత్వం భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# గోరంట్ల మాధవ్‌పై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలి

**- అంతర్యుద్ధం అంటే అర్థం ఏంటి - కూటమి ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేస్తున్నారా..**

**- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన టీడీపీ, జనసేన నాయకులు**

**- మాధవ్ వ్యాఖ్యలపై చర్యలు తీసుకుంటామన్న ఎస్పీ జగదీష్**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మరో వివాదంలో చిక్కుకున్నారు. విజయవాడ పోలీసుల నుంచి నోటీసులు అందుకున్న మాధవ్ రాష్ట్రంలో అంతర్యుద్ధం రానుందంటూ చేసిన వ్యాఖ్యల మీద తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అంశంపై వారు జిల్లా ఎస్పీ జగదీష్ కు ఫిర్యాదు చేశారు. అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన టిడిపి, జనసేన నాయకులు గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసి, దానికి సంబంధించిన వీడియోలను అందజేశారు. రాష్ట్రంలో అంతర్యుద్ధం రానుందంటే ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు గోరంట్ల మాధవ్ తో పాటు వైసీపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోందని వివరించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి.. వ్యక్తులు, వర్గాల మధ్య వైశ్యమ్యాలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. అందుకే గోరంట్ల మాధవ్ ని అరెస్టు చేసి విచారించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ కూడా సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఫిర్యాదు చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహా, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ మొదటి నుంచి వివాదాలతో గోరంట్ల మాధవ్ వార్తల్లో ఉన్నారని.. ఆయన పబ్లిసిటీ కోసం ఏమైనా చేస్తారన్నారు. సీఐగా ఉన్నప్పటి నుంచి ఆయన తీరు ఇలానే ఉందన్నారు. అత్యాచార బాధితుల పేర్లను బహిరంగంగా చెప్పినందుకు కేసులు నమోదయ్యాయన్నారు. దీనిపై ఫిర్యాదు చేసింది కూడా గతంలో వైసీపీలో ఉన్న వాసి రెడ్డి పద్మ అని గుర్తు చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వానికి ఏంటి సంబంధం అని నిలదీశారు. ఇందులో మాకేంటి సంబంధం అని ప్రశ్నించారు. దానికి అంతర్యుద్ధం వస్తుందని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేస్తున్నారా అంటూ నిలదీశారు. ఇలాంటి వ్యాఖ్యల మీద రాజద్రోహం కింద కేసు నమోదు చేయాలన్నారు. గోరంట్ల మాధవ్ ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే జిల్లా నుంచి తరిమికొడతామని హెచ్చరించారు. జనసేన నగర అధ్యక్షుడు బాబురావు, నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్ లు మాట్లాడుతూ.. గోరంట్ల మాధవ్ అనంతపురం జిల్లాకు పట్టిన ఒక చీడపురుగు లాంటి వ్యక్తి అని వ్యాఖ్యానించారు. మాధవ్ కాదు కదా జగన్ రెడ్డి వచ్చి ఎన్ని కుట్రలు పన్నినా కూటమి ప్రభుత్వాన్ని ఇంచు కూడా కదిలించలేరని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, సరిపూటి శ్రీకాంత్, అమర్ యాదవ్, రామలింగం, జనసేన నగర ప్రధాన కార్యదర్శి మెదర వెంకటేష్, నాయకులు శరణ్య, ఆకుల అశోక్, అనిల్ కుమార్, సంతోష్, విశ్వనాథ్, మంజుల, జయమ్మ, శైలజ సరిత, రామ్మోహన్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

# లెక్కలు ఫుల్, ఖజానా నిల్..

**- ప్రజలను మభ్యపెట్టడానికి ఈ బడ్జెట్ - ఈ బడ్జెట్ లో రాయలసీమకు తీవ్ర అన్యాయం**




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:- ప్రవేశపెట్టిన బడ్జెట్ లెక్కలు ఫుల్ ఖజానా నిల్ మాదిరిగా ఉందని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేస్తూ3,22,359 కోట్ల భారీ బడ్జెట్ను ప్రతిపాదించగా అందులో రెవిన్యూలోటు 33,185 కోట్లు, ద్రవ్యలోటు 79,926 కోట్లుగా నిర్ణయించారన్నారు.ఇంత లోటును ఎలా పూడుస్తారనీ ,అప్పులు చేస్తారా? ఆస్తులు అమ్ముతారా? లేక ప్రజలపై భారం మోపుతారా? దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం లో జగన్ హయాంలో 4 లక్షల 21 వేల 201 కోట్ల రూపాయలు అప్పు చేశారని బడ్జెట్లో చెప్పారన్నారు.మరిప్పుడు 7 లక్షల కోట్లకు పైగా అప్పులు చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగానికి, నీటిపారుదల రంగానికి ప్రాధాన్యతే ఇవ్వలేదన్నారు.సాగునీటి రంగానికి కనీసం 10% కేటాయింపులు ఉండాలన్నారు .అంటే లెక్క ప్రకారం 32 వేల కోట్లు కేటాయించాలన్నారు.సాగునీటికి కేటాయించింది కేవలం 11,314 కోట్లు మాత్రమేనని 3.5% కూడా లేదన్నారు. పోలవరం కాకుండా రాష్ట్రంలో సాగునీటికి 77,845 కోట్ల రూపాయలు కావాలనీ,ఒక్క రాయలసీమకే 40,480 కోట్లు అవసరం ఉందన్నారు.ఈ అరకొర కేటాయింపులతో కచ్చితంగా రాయలసీమకు అన్యాయం జరుగుతుం దన్నారు.ధరల స్థిరీకరణకు 4,500 కోట్లు అవసరమని ,కానీ 300 కోట్లే కేటాయించారన్నారు .గిట్టుబాటుధరల్లేక రైతులు అల్లాడుతుంటే, ఈ నిధులు సరిపోతాయాఅని ప్రశ్నించారు.అన్నదాత సుఖీభవకు 10,400 కోట్లు అవసరం కాగా 6,300 కోట్లు మాత్రమే కేటాయిం చారన్నారు.కౌలు రైతులను పూర్తిగా విస్మరించారన్నారు. ఉచిత బస్సును హామీని అటకెక్కించార న్నారు. ప్రతినెలా మహిళకు 1500 ఇస్తామనీ హామీ ఇచ్చారని, బడ్జెట్లోఈ ప్రస్తావించనేలేదన్నారు. ప్రతి నెలా నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని దీనిపైన స్పష్టత ఇవ్వలేదన్నారు.బీసీలకు 50 ఏళ్లు దాటితే పెన్షన్, చంద్రన్న బీమా పథకాలనూ పక్కనపెట్టేశారన్నారు. ఆటో,టాక్సీ, లారీ డ్రైవర్లకు ఏటా 15000 ఇస్తామన్న హామీని పక్కన పెట్టారన్నారు.లాయర్లకు నెలకు 10 వేలు, కాపు సంక్షేమానికి 15,000 కోట్లు, పెళ్లికానుక లక్ష రూపాయలు ఇస్తామని ప్రగల్భాలు పరికారన్నారు. తల్లికి వందనం, దీపం పథకాల్లోనూ భారీ కోత విధించారన్నారు.తల్లికి వందనానికి 25 వేల కోట్లు కావాలనీ ,కానీ కేవలం 9,400 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నా రన్నారు. కోటీ 55 లక్షల మంది దీపం లబ్దిదారులను 90 లక్షలకు కుదించడమే గాక, బడ్జెట్లో 4 వేల కోట్లను కాస్త 2,601 తగ్గించేశారన్నారు.డ్వాక్రా మహిళలకు 10 లక్షల వరకూ సున్నా వడ్డీకి రుణమిస్తామని ప్రకటించిన కూటమి ఈ బడ్జెట్లో దానిపై ఒక్క మాటా చెప్పలేదన్నారు. గాలి బడ్జెట్ను గొప్ప బడ్జెట్ గా కీర్తిస్తున్న కూటమి నేతలు ఊహల నుంచి వాస్తవాల్లోకి రావాలన్నారు. పైగా దేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన మోదీని పదేపదే కీర్తించడం మరీ విడ్డూరంగా ఉందన్నారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం



కదిరి, మేజర్ న్యూస్: కదిరి మున్సిపల్ పరిధిలోని కుట్టాగుల్ల తారకరామా నగర్ లో నివాసముంటున్న ట్రాక్టర్ డ్రైవర్ ఆదెప్ప శు క్రవారం సూపర్ వాస్మోల్ సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పట్టణ సీఐ డివి నారాయణ రెడ్డి తెలిపిన మేరకు.. డ్రైవర్ ఆదెప్ప కుతగుల్ల కు చెందిన హరిప్రసాద్ వద్ద పది సంవత్సరాల క్రితం 50,000 అప్పు తీసుకొని ప్రాంసరీ నోటు కూడా రాసిచ్చాడన్నారు. బాధితుడు హరిప్రసాద్ వద్దనే ఉంటూ వచ్చిన కూలి డబ్బులు ఆయనకే జమ చేస్తున్నాడని, ఇంకా 1, 14,000 వడ్డీతో కలిపి చెల్లించాలని గత మూడు వారాలుగా ఇంటి వద్దకు వచ్చి వేధిస్తున్నాడని, దీంతో సూపర్ వాస్మోల్ సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాధితుడిని కదిరి ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం అనంతపురం కు తరలించాలని వైద్యులు సూచించారు. బాధితుడు ఆదెప్ప భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ సీఐ తెలిపారు.



## పివికేఐటిలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రుద్రంపేట పివికేకే ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) లో హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రమేష్ బాబు అధ్యక్షతన జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జెఎన్‌టియు భౌతిక శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ ఆర్. పద్మ సువర్ణ మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రం యొక్క ఆవశ్యకతను, ప్రాచీన కాల పద్ధతులను నేటి కాలానికి అనుసంధానిస్తూ దానిలోని పరమార్థాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ ఉత్తేజపరిచారు. తదుపరి కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రాన్ని ప్రస్తుత కాలంలో అవలంబిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సైబర్ సెక్యూరిటీల వాడకం లో ఎలా ఉపయోగిస్తున్నామో, వాటి ఉపయోగాలను చక్కగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. మన జీవన మనుగడలో విజ్ఞాన శాస్త్రానికి ఉన్న గొప్పతనాన్ని ఉదాహరణలతో వివరించారు. కళాశాల మేనేజ్మెంట్ రెప్రజెంటేటివ్ కె శ్రీకాంత్ రెడ్డి, ఏవో డాక్టర్ కె మనోహర్ రెడ్డి విజ్ఞాన శాస్త్రాన్ని ఉపయోగించుకొని సమాజానికి ఉపయోగపడే కొత్త ఆవిష్కరణలను రూపొందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు, పోస్టర్ లు ,ఫేస్ పెయింటింగులు అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన వారికి అతిథులచే బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ టి. లక్ష్మీ నరసప్ప, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వాసుదేవరెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో సాగునీటి రంగానికి అన్యాయం

### – జలసాధన సమితి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సాగునీటి రంగానికి నిధులు కేటాయింపులో తీవ్ర అన్యాయం చేసిందని జలసాధన సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి రాంకుమార్, ఓపి డియర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. 2025-26 సంవత్సరానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 3,22,359 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయింపులు చూపించిందని,. ఇందులో సాగునీటి రంగానికి రూ. 18,019 కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపినట్లు చూపించారన్నారు. ఇది బడ్జెట్లో 5.58 శాతం మాత్రమేనని, ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ. 6,705 కోట్ల కేటాయింపులు ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ సాగునీటి రంగానికి కేవలం రూ. 11,314 కోట్ల రూపాయలు మాత్రమే అన్నారు. బడ్జెట్లో సాగునీటి రంగానికి 3.50 శాతం మాత్రమే నిధులు కేటాయింపు చేశారన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలవరం కాక ,77,845 కోట్ల రూపాయల అవసరం ఉన్నట్లు గతంలో జలవనురల శాఖ అంచనా వేసింది. ఇందులో రాయలసీమ ప్రాజెక్టులకు 40,480 కోట్ల రూపాయలు అవసరం ఉన్నట్లు చెప్పారు. ఈ విధంగా బడ్జెట్లో కేవలము మూడున్నర శాతం మాత్రమే కేటాయింపు చేయటం వల్ల, ఇంకా పది సంవత్సరాలు అయినా నిర్దేశించిన ప్రాజెక్టులు పూర్తి కావన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి సాగునీటి రంగంలో రాయలసీమ, అన్యాయానికి గురవుతూనే ఉందన్నారు. రాయలసీమలోని ప్రాజెక్టులు నిర్దేశించిన విధంగా పూర్తి చేయటానికి అవసరమైన రూ. 40,000 కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్టు విడుదల చేయాలని ,ఎన్డీఏ చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో హామీ ఇచ్చిన విధంగా కేంద్ర కేంద్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు విడుదల చేసి రెండేళ్లలో పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఉద్యోగులను నిరాశ పరచిన బడ్జెట్

### – ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉద్యోగుల ను తీవ్ర నిరాశకు గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ విమర్శించారు. అధికారం లోకి వచ్చిన వెంటనే ఇంటీరియం రిలీఫ్ ఇస్తామని ఎన్నికల వేల స్పష్టమైన హామీ ఇచ్చి ప్రస్తుత బడ్జెట్ లో ఉద్యోగుల ఆర్థిక బకాయిల పై నిధులు కేటాయించక పోవడం సరైనది కాదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల పై తమ వైఖరి స్పష్టం చేయాలని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు లకు రావాల్సిన ఇరవై వేల కోట్ల ఆర్థిక బకాయిలు చెల్లించడం లో నిర్లక్ష్యం వహించిందని, నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పై ఉద్యోగులు నమ్మకం తో ఉన్నారని అన్నారు. ఎన్నికల సమయం లో కూటమి ప్రభుత్వం ఉద్యోగుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## సెయింట్ థామస్ పాఠశాలలో సివి రామన్ జయంతి



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థులు సర్ సివి రామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యా పకులు జేవి రమణ, ప్రిన్సిపల్ షబ్బీర్, వైస్ ప్రిన్సిపల్ రాణి, సైన్స్ ఫారెస్ట్ ప్రాజెక్ట్ విద్యార్థులు తయారు చేసినటువంటి కిడ్నీ , గోబ్లెలు వామింగ్, లైటింగ్ కండక్టర్, సోర్స్ అఫ్ వాటర్, పార్ట్స్ అఫ్ ఫ్లవర్, వాటర్ డిస్పెన్సర్, డ్రైపిరిగేఎయన్, క్లిమిపే చేంజ్, హ్యూమన్ హార్ట్, ఐ స్ ర ఓ, ఆఫర్ స్టేషన్, సీసన్స్, వర్కింగ్ అఫ్ లంగ్స్, గ్రీన్ హౌస్ ఎఫెక్ట్, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆయన 1888 నవంబర్ 7న తిరువానైకోయిల్‌లో జన్మిం చారు. కాంతి ఒక పారదర్శక పదార్థం గుండా వెళుతున్నప్పుడు, విక్షేపం చెందిన కొన్ని కాంతి తరంగదైర్ఘ్యం లో మారుతుందని ఆయన కనుగొన్నారు. ఈ దృగ్విషయాన్ని రామన్ స్కాటరింగ్ అని పిలుస్తారు. 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించింది. ఆయన రచనలు కొత్త తరాల శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిస్తూ ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సాంబ, సుదర్శన్ పి ఈ టీ జగదీశ్, కరాటే మాస్టర్ షేక్షావలి, సైన్స్ ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొ న్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో కార్మికులకు ఒరిగిందేమీ లేదు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : 2025-26 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ ప్రసంగంలో కొన్ని పథకాల అమలు కోసం కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చిన ఆర్థిక మంత్రి, జీతాల కోసం పనిచేస్తున్న కార్మికులకు బడ్జెట్లో చోటు ఇవ్వక పోవడం బాధాకరమని సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్ అన్నారు. బడ్జెట్ పై వారు స్పందిస్తూ ఎటువంటి జీఓ ఇవ్వకుండానే మానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేసిన ఘనత తమదేనని చెప్పుకోవడం గడ్డి చూపించి గుర్రాన్ని పరిగెత్తించడంతో సమన్నారు. మరో వాగ్దానం ప్రకారం ఆశా వర్కర్ల జీతాల పెంపుకు ఎటువంటి ప్రస్తావన చేయలేదని. ముఠా కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయలేదని, భవన నిర్మాణ బోర్డును తిరిగి పునరుద్ధరిస్తామని చెప్పినప్పటికీ దాని ప్రస్తావన బడ్జెట్ ప్రసంగంలో లేదన్నారు. కూటమి నాయకులు ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన విధంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ఈ బడ్జెట్లో తిరిగి జమ చేయలేదన్నారు. సామాన్యుల సంతోషమే రాజుల సంతోషమని బడ్జెట్ ప్రసంగంలో కూటమి ప్రభుత్వం చెప్పుకుందని కానీ షాపులు, మాల్స్, ప్రైవేట్ ఆసుపత్రులు, విద్యా సంస్థలు, పెట్రోల్ బంకులు, హోటల్స్ తదితర ఎంప్లాయిమెంట్స్ పనిచేస్తున్న 50 లక్షల మంది కార్మికుల వేతనాలు 2006 – 07 తర్వాత ఇంత వరకూ పెంచలేదన్నారు. ఈ బడ్జెట్లో కూడా వాటిని పెంచుతామని ఎక్కడ ప్రస్తావిం చలేదన్నారు. గత ప్రభుత్వ విచ్ఛిన్నం వలస అప్పు తీసుకునే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా మిగిలిందని ప్రసంగంలో చెబుతూనే, ఈ బడ్జెట్లో రూ. 80 వేల కోట్లు అప్పులను ప్రతిపాదించారు, వేతనాల కోసం, కూలి కోసం శ్రమ చేసి బ్రతికేవారికెవ్వరికైనా కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే వారిని సంతృప్తి పర్చలేవని 2024 రాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో తేలిందని ఈ ఫలితాల నుండైనా కూటమి ప్రభుత్వం తెలుసుకోలేదన్నారు. కార్మికుల వేతనాల కోసం, సంక్షేమం కోసం తగిన విధంగా బడ్జెట్ ప్రతిపాదనల్లో తగిన మార్పులు చేయాలని డిమాండ్ చేసారు.

## హరీష్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



కదిరి రూరల్, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ అధ్యక్షతన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకుంటామని తెలిపారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు అన్నారు. దీంతో ఆ రోజునే నేషనల్ సైన్స్ డేగా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని గుర్తు చేశారు. భారతదేశ గడ్డపై చదువుకుని, తలమానికమైన పరిశోధనలు జరిపి స్కైన్స్‌లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి రామన్ అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని గొప్ప గొప్ప శాస్త్ర వేత్తలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరి మన దేశ గౌరవాన్ని పెంచాలని ఆకాంక్షించారు. ఇదే సందర్భంలో విద్యార్థులు వివిధ అంశాలపై చేసిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులకు నిరాశ..

### – ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం

నల్లమాడ, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఉద్యోగులకు వేతన సవరణకు సంబంధించిన ఎటు వంటి నిధులు కేటాయించకపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల్లో తీవ్ర నిరాశను వ్యక్తపర చినట్లు ఆంధ్ర ప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం 1938 అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బడా. హరి ప్రసాద్ రెడ్డి, కాలువ. సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు . 12వ వేతన సవర ణకు సంబంధించి ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యమైనప్పటికీ ఎన్నికల ముందు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిన ఈ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిందని నేటికీ వాటిని అస్సలు పట్టించుకోకపోవడం అదేవిధంగా బకాయి లుగా ఉన్న కరువు భత్యం ఇప్పటివరకు ఒకటి కూడా చెల్లింపు చేయకపోవడం ఉద్యో గుల సంక్షేమంపట్ల ఈ ప్రభుత్వానికి గల నిర్లక్ష్యమునకు నిదర్శ నమే కారణమన్నారు. నేటి బడ్జెట్లో వేతన సవరణకు ఎటువంటి కేటాయింపులు కేటాయించకపోవడం దుర్మార్గపు చర్య అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉద్యోగులకు రావలసిన అన్నింటిని మంజూరుకు డిమాండ్ల సాధనకు కృషి చేయనున్నట్లుతెలిపారు.

## పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించండి: ఎస్ఎఫ్ఐ



పుట్టపర్తి రూరల్, మేజర్ న్యూస్ : 3 తేదీ నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్న తరుణంలో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలని శ్రీ సత్య సాయి జిల్లాఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం కొత్తచెరువులోని డి వై ఈ ఓ రఘునాథ్ రెడ్డికి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. పరీక్ష కేంద్రాలలో తాగునీటి ఏర్పాటు , ప్రథమ చికిత్స కిట్లు, ఇతర మౌలిక వరుసతులు కల్పించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు విష్ణువర్ధన్ , బుక్కపట్నం మండల అధ్యక్షులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యం వికటించి యువకుడు మృతి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆర్ఎంపీ వైద్యుడు చేసిన చికిత్స వికటించి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన రాయదుర్గం పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. పూజారి విజయ్ బెంగళూరులో వలస కూలిగా పనిచేసేవాడు. అతని తండ్రి వెంకటేష్ ఈనెల 24 తేదీన గుండెపోటుకు గురై మృతి చెందడంతో, బెంగళూరు నుంచి వచ్చి తండ్రి అంతిమ సంస్కారాలు పూర్తి చేశాడు. గురువారం మధ్యాహ్నం విజయ్ (28) కు కడుపునొప్పి రావడంతో పట్టణంలోని బళ్లారి రోడ్డులో క్లినిక్ నిర్వహిస్తున్న ఆర్ఎంపి వైద్యుడు డా.చెన్నవీర వద్దకు వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. అక్కడ ఇంజక్షన్ చేసి , రకరకాల మాత్రలు రాసిచ్చారు. ఎంతకీ తగ్గక పోవడంతో మరోసారి గురువారం సాయంత్రం కూడా ఆ వైద్యుడు దగ్గరికి వెళ్ళాడు. ఆయన మరోసారి యధావిధిగా రకరకాల మాత్రలు రాసి ఇచ్చారు. వాటిల్లో నిద్ర మాత్రలు కూడా ఉన్నాయి. ఆ మాత్ర వేసుకొని పడుకున్నాడు. శుక్రవారం ఉదయం ఎంతకీ లేవలేదు . తల్లి మరియు కుటుంబ సభ్యులు బలవంతంగా నిద్రలేపి అల్పాహారం తినిపించారు. అల్పాహారం అనంతరం ఆయన తిరిగి నిద్రలోకి ఉపక్రమించారు. సాయంత్రం అయినా నిద్ర లేవకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు .



అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భర్త మృతి చెంది ఐదు రోజులు కూడా గడవకముందే ఉన్న ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడం తో తల్లి లక్ష్మీదేవి , మృతుడి భార్య గుండెలవిసేలా రోదించారు. మృతుడు విజయ్ కి భార్య తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.